VISALAANDHRA VIJAYAWADA Phone No. 576

పేజీలు 6 నయాపైసలు రిజిష్టర్డు నెం A 193

విశాలాంధ్ర

నంపుటి 7 • విజయవాడ సోమవారం ఆశ్వయుజం 7-1880 [సెప్టెంబరు 29-1958] • సంచిక 190

Iris Inks for ALL PENS IN FIVE COLOURS

ఐరిస్ సిరాలు
పార్కర్ పెన్ కలాలకు చాలా మంచివి.
తయారు చేయువారు :
Research Chemical Laboratories,
Madras-4, Bangalore-3 New Delhi-1.

కేరళలో ప్రణాళిక కేటాయింపులు

ముఖ్యమంత్రి నంబూద్రిపాద్ వివరణ

తిరువనంతపురం, సెప్టెంబరు 28

ద్వితీయ పంచవర్ష ప్రణాళిక ఆఖరి రెండు సంవత్సరాల కేటాయింపులో కేరళకు సంబంధించినంతవరకు ఎట్టి కోత ఉండదని తాను ఆశిస్తున్నట్లు నేడు ఢిల్లీనుండి తిరిగివచ్చిన కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ విమానాశ్రయంలో పత్రికా విలేఖరులకు తెలిపారు.

కేరళ రాష్ట్ర ప్రణాళికా లక్ష్యాలలో మూడు వంతులు పూర్తి

ఢిల్లీ బహిరంగసభలో ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ ప్రకటన

కాంగ్రెసు అధ్యక్షుని ఆరోపణలు నిజంకాదని జవాబు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 27

ద్వితీయ పంచవర్ష ప్రణాళిక లక్ష్యాలను పూర్తి చేయటంలో కేరళ ప్రభుత్వం విఫలమైందని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఢేబర్ చేసిన విమర్శ సరికాదని కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ నేడిక్కడ జరిగిన ఒక బహిరంగసభలో చెప్పారు.

1957-58 సంవత్సరానికి కేటాయించిన 15 కోట్ల రూపాయలలో తన ప్రభుత్వం 14 కోట్ల రూపాయలు ఖర్చుచేసిందని, ప్రణాళికా లక్ష్యాల్లో 75 శాతం పూర్తిచేసిందని శ్రీ నంబూద్రిపాద్ వివరించారు.

కేరళ రాష్ట్రంలో ప్రతిపక్షాల సహాయ నిరాకరణవలన ప్రణాళికా నిర్వహణలో తన ప్రభుత్వం ఎన్నో యిబ్బందులను యెదుర్కొనవలసి వస్తున్నదని శ్రీ నంబూద్రిపాద్ పేర్కొన్నారు.

కనీసం ప్రణాళికా నిర్వహణలోనైనా రాష్ట్రంలోని ప్రతిపక్షాలు, ముఖ్యంగా కాంగ్రెసుపార్టీ కేరళ ప్రభుత్వంతో సహకరించాలని ఆయన కోరారు.

"కాంగ్రెస్‌పార్టీ అఖిలభారత నాయకులు కేరళ ప్రభుత్వంపై అంతులేని ఆరోపణలు చేస్తున్నారు. ప్రతిదానికీ ఆరోపణకు జవాబు చెప్పటం నిరుపయోగం. అయితే కేరళ ప్రభుత్వం పంచవర్ష ప్రణాళిక లక్ష్యాలను సాధించటంలో విఫలమయిందని శ్రీ ఢేబర్ చేసిన ఆరోపణను మాత్రం ప్రత్యేకంగా కాదనిండిందదలచాను" అని శ్రీ నంబూద్రిపాద్ అన్నారు తరువాత ప్రణాళికవిజయానికి కమ్యూనిస్టుప్రభుత్వం చేస్తున్న కృషిని వివరించారు.

అన్నిపక్షాలకుబి కేపద్ధతి

తొలుత నంబూద్రిపాద్ కేరళలో ప్రతిపక్షాల ప్రవర్తనగూర్చి వివరించారు. దేశంలో అధికార పార్టీలు, ప్రతిపక్షపార్టీలు అనుసరించదగు ఒక "ప్రవర్తనా పద్ధతి" తప్పక రూపొందించాలని కేరళ ముఖ్యమంత్రి నొక్కి చెప్పారు. అలాంటి నియమావళిని కమ్యూనిస్టు పార్టీ హృదయపూర్వకంగా ఆహ్వానిస్తుందని, అవలంబిస్తుందని శ్రీనంబూద్రిపాద్ వివరం చేశారు.

తన్నం కుంపన్నా కేరళ ముఖ్యమంత్రి ఉపన్యాసం వినటానికి, కేరళ ప్రభుత్వం సాధించిన విజయాలను తెలుసుకోవటానికి అశేష ప్రజానీకం ఢిల్లీ కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన జరిగిన యీ బహిరంగసభకు అరుదెంచారు. అనేకమంది కాంగ్రెసు ప్రముఖులు, కాంగ్రెసు పార్లమెంటు సభ్యులుకూడా యీ బహిరంగ సభకు హాజరయ్యారు

టోకియోలో రాష్ట్రపతికి ఘనస్వాగతం

టోక్యో, సెప్టెంబరు 27

రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్, "బీజయోరాణి" విమానంలో నేటి సాయంత్రం టోకియో చేరారు.

టోకియో విమానాశ్రయంలో జపాను చక్రవర్తి హిరోహిటో యువరాజు అకిహిటో, జపాను ప్రధాని నోబుసుకే కిషీ రాష్ట్రపతికి స్వాగతమిచ్చారు.

రాష్ట్రపతి రాకకు గౌరవ సూచకంగా జపాను సైనికదళం 21 ఫిరంగి గుళ్ళు పేల్చింది.

జపానులో భారతదేశ రాయబారి శ్రీ మందాత్రేశ్వర్ యీ రాష్ట్రపతిని జపాను చక్రవర్తికి పరిచయం చేశారు.

నేతాజీకి రాష్ట్రపతి శ్రద్ధాంజలి

రాష్ట్రపతి నిలయం, సెప్టెంబరు 27

రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్ నేడు రాజధాని నిమాన ప్రయాణం చేస్తున్న పత్రికావిలేఖరులతో ముచ్చటిస్తూ, సుభాష్ చంద్రబోసు చితాభస్మం భద్రపరచబడిన రంగూన్ దేవాలయాన్ని సందర్శించి సుభాష్ బాబుకు శ్రద్ధాంజలి ఘటిస్తానని చెప్పారు.

రంగూన్ దేవాలయం టోకియో నగరానికి దగ్గరలోనే వుంది. సుభాష్ బాబు అస్థికలను భారతదేశం తీసుకెళ్లటం గురించి తనకేమీ తెలియదన్నారు.

డిసెంబరులో ఇండోనేషియా సందర్శిస్తానని పత్రికా విలేఖరులకు రాష్ట్రపతి తెలియజేశారు. యుగోస్లావియా అధ్యక్షుడు టిటోకూడా తనను ఆహ్వానించినట్లు రాష్ట్రపతి తెలియజేశారు.

కేరళలో 10 వేల మందికి ఉద్యోగాలు

తిరువనంతపురం, సెప్టెంబరు 27

కేరళలో కమ్యూనిస్టు ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుంచి ఇంతవరకు పది వేల మందికి పైగా ఉద్యోగ వసతి కల్పించింది.

కేరళ పరిశ్రమలశాఖ ప్రచురించిన "అభివృద్ధి కృషి" అన్న కరపత్రంలో ఈ విషయం పేర్కొన్నారు.

రాష్ట్రంలో కొత్తపరిశ్రమలను స్థాపించటంవల్ల పదివేలమందికి పైగా ఉద్యోగవసతి కల్పించటం సాధ్యపడింది.

ప్రభుత్వంతో స్థానాలతో త్వరలో ప్రారంభించబోతున్న మరికొన్ని పరిశ్రమలలో 27 వేలమందికి ఉద్యోగవసతి లభించగలదని ఈ కరపత్రంలో వివరించారు. త్వరలో ప్రారంభించబోతున్న ఖాదీ, తదితర గ్రామీణ పరిశ్రమలలో పదివేలమందికి, ఇతర పరిశ్రమలలో 12 వేలమందికి ఉద్యోగాలు లభిస్తాయి.

కేరళలో కొత్తగా పరిశ్రమలు స్థాపించేందుకు 51 మంది పారిశ్రామికవేత్తలకు రు.9 లక్షలను ప్రభుత్వం అప్పుగా మంజూరు చేసిందని ఈ కరపత్రంలో పేర్కొన్నారు.

పార్లమెంటు వాయిదా

న్యూఢిల్లీ, సెప్టెంబరు 27

పార్లమెంటు ఉభయసభలూ నేడు కాలనిర్ణయం లేకుండా వాయిదాపడ్డాయి.

లోక్‌సభ తిరిగి నవంబరు 17 వ తేదీన సమావేశం కాగలదని తెలియవస్తోంది.

రాజ్యసభ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 27

సుప్రీంకోర్టు జడ్జీల (పదవీకాలం, ఉద్యోగం) బిల్లును అంతర్జాతీయ సైకాస్ కార్పొరేషన్ (రక్షణల) బిల్లును ఆమోదించినది.

అవాంతర పరిస్థితి

నాజర్ ప్రకటన

కైరో, సెప్టెంబరు 27

ఈజిప్టు అరబ్ రిపబ్లిక్‌లో అవాంతర పరిస్థితి ఏర్పడినట్లు అధ్యక్షులు నాజర్ నేడు ప్రకటించారు.

ఈ ప్రకటనకు హేతువేమిటో మాత్రం వివరించలేదు.

జపానులో పెనుతుపాను

టోకియో, సెప్టెంబరు 27

జపాను నిన్న పెద్ద తుపానుకు గురయింది. 24 సంవత్సరాల కాలములో అత్యంత ఘోరమైన తుపాను ఎప్పుడూ జపాను దేశాన్ని తాకలేదని తెలుస్తున్నది. తుపాను ప్రభావానికి గురై 234 మంది చనిపోయారు. 2 వేల మందికి పైచిలుకు తీవ్రంగా గాయపడ్డారు 48 గంటలనుండి టోకియోలో వర్షం కుండపోతగా కురుస్తోంది.

ఇంకా 861 మంది జాడతెలియరావడంలేదు

నేడు 10 లక్షలమంది ప్రభుత్వ ఉద్యోగులు, వాలంటీర్లు తుఫాను బాధితుల సహాయార్థం కృషి చేస్తున్నారు.

ఈ తుపానును 'ఈడ' అంటారు. ఇది 24 సంవత్సరాలకు ఒకసారి జపానుమీదుగా పోతూవుంటుంది.

బర్మాలో సైనికపాలన

రంగూన్, సెప్టెంబరు 28

బర్మాలో సైనికపాలన అప్పుడే ప్రారంభమైంది.

దేశంలో కొన్నిచోట్ల పరిపాలనాధ్యక్షులను, పోలీసుధ్యక్షులను సైనికులు స్వీకరించారని బర్మా సర్వసేనాని నేనిన్ నేడు రంగూన్ రేడియోలో ప్రసంగిస్తూ చెప్పారు.

సర్వసేనాని జనరల్ నేనిన్ తన అధికారాలను దఖలుపర్చే పత్రాలపై ప్రధాని యూనూ సంతకం చేశారనీ, అది అతిరహస్యంగా జరిందనీ తెలిస్తోంది.

జనరల్ నేనిన్‌ను కొత్త ప్రధానిగా ఎన్నుకొనే నిమిత్తం బర్మా పార్లమెంటు అక్టోబరు 28 వ తేదీన సమావేశం కావాలని అధ్యక్షుడు యు విన్ మాంగ్ నేడు ఆజ్ఞనిచ్చారు. అక్టోబరు 28 వ తేదీన యూనూ లాంఛన పూర్వకంగా రాజీనామాచేసి, అధికారాన్ని సర్వసేనానికి ప్రధానం చేస్తారట.

బర్మాలో పరిపాలనాధికారాలను సర్వసేనానికి అప్పగిస్తూ ప్రధాని యూనూ తీసుకున్న చర్య "వివేకం" తో కూడినదనీ, ఆచర్య ద్వారా రానున్న ప్రమాదాన్ని నివారించారనీ ప్రజలు భావిస్తున్నట్లు పి. టి. ఐ. విలేఖరి వ్రాస్తున్నాడు.

శ్రీ పంత్ వ్యాఖ్య

న్యూఢిల్లీ, సెప్టెంబరు 27

బర్మాలో చాలా విషయం పరిస్థితులు ఏర్పడ్డాయి అని నేడిక్కడ జరిగిన పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీ సమావేశంలో ఉపవాణిజ్యమంత్రి శ్రీ పంత్ మాట్లాడుతూ అన్నారు.

తూర్పు పాకిస్తాన్‌లో ఇటీవల జరిగిన సంఘటనలగురించి మాట్లాడుతూ తూర్పు పాకిస్తాన్ శాసనసభా డిప్యూటీ స్పీకరు ప్రమాదాలకర్థాలో ఉండగా మామూలు ప్రయాణ నియమాలను సడలించి కలకత్తానుండి హుటాహుటిని డాక్టరును పంపించామనీ కాని లాభం లేకపోయిందనీ అన్నారు.

మన ఇరుగుపొరుగు దేశాలలో జరుగుతున్న ఘటనలు మనకొక హెచ్చరికగా ఉండాలని శ్రీ పంత్ అన్నారు.

దారిద్ర్య నిర్మూలనకు ఐక్యకృషి అవసరం

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రసంగం

హైదరాబాద్, సెప్టెంబరు 28

ఉత్కట శత్రువైన దారిద్ర్యానికి వ్యతిరేకంగా మన ప్రజలంతా సమైక్యంగా పోరాడాలని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు నేడిక్కడ "ఫ్రాంక్ ఆంథోనీ వాణిజ్య సంస్థకు" ప్రారంభోత్సవం జరుపుతూ పేర్కొన్నారు.

కుల, మత విభేదాలతో నిమిత్తం లేకుండా దేశంలోని పౌరులందరికీ కనీస అవసరాలను, తినటానికితిండి, కట్టడానికి బట్ట, ఉండటానికి ఇల్లు లభించేటట్లు చేయాలని ఆయన వక్కాణించారు.

దేశాభివృద్ధి కార్యక్రమంలో సర్వజనులు పాల్గొనేందుకు వీలుగా మనం ప్రజాతంత్ర పద్ధతులను చేపట్టాలి. మతం అన్నది ఒక వ్యక్తి ఆంతరంగిక విషయం. ప్రభుత్వం దృష్టిలో అంతా సమానులే. సోషలిస్టు సమాజస్థాపనే తమ లక్ష్యం అని ఆయన అన్నారు.

ధనవంతులు మరింత ధనవంతులు కావటం, పేదలు మరింత నిరుపేదలు కావటం అనుమతించబడదని శ్రీ సంజీవరెడ్డిగారు అన్నారు.

ఏ సంస్థ అభివృద్ధి అయినా ఆ సంస్థలోని సభ్యుల నిజాయితీపైన, చిత్తశుద్ధిపైన ప్రధానంగా ఆధారపడి వుంటుందన్నారు.

పార్లమెంటు సభ్యుడు శ్రీ ఫ్రాంక్ ఆంథోనీ చిత్రపటాన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరించారు.

ఆంగ్లో-ఇండియన్ సంస్థ ఆధ్వర్యంలో "ఫ్రాంక్ ఆంథోనీ వాణిజ్య సంస్థ" ఇక్కడ స్థాపించబడుతున్నది. ఈ సంస్థలో ఆంగ్లో-ఇండియన్లకు టైపురైటింగ్, షార్టుహాండులలో ఉచితంగా శిక్షణ గరపుతారు. 16 మందికి ఉపకార వేతనం కూడా యిస్తారు.

ఆంగ్లో-ఇండియన్ సంస్థ ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షుడు ఫ్రాన్సిడెజ్ యీ సంస్థ స్థాపనకు బాగా కృషిచేశారు.

రాష్ట్రపతి బర్మా పర్యటన రద్దు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 27

రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ బర్మాపర్యటన రద్దు అయినట్లు ఇక్కడ అధికారవర్గాలవారు తెలియజేశారు

యు. పి. ప్రజా సోషలిస్టు పార్టీ చర్చలు

లక్నో, సెప్టెంబరు 27

యు. పి ప్రజాసోషలిస్టుపార్టీ కార్యవర్గ నేడు సమావేశమై ఆహార సమస్య గురించి, ముఖ్యంగా ముఖ్యమంత్రి చౌధరి గురించి చర్చించారు. ఈ విషయంపై ప్రభుత్వంతో సంప్రదించి ఒప్పందం తుదుస్సులోడానికి శాసనసభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ త్రిలోక్ సింగ్ మరియు సభ్యులకు అధికారం యిచ్చారు. అరెస్టు చేయబడిన మిగిలిన ప్రతిపక్ష నాయకులనుకూడా విడుదల చేయడం అవసరమని ఆహార సమస్యపై ఒప్పందానికి యిది అవసరమని సమావేశం వారు అభిప్రాయపడ్డారు.

విచారణ వాయిదా

లక్నో, సెప్టెంబరు 27

యు. పి. శాసనసభా సోషలిస్టు నాయకుడు రాజనారాయణను పోలీసులు జైలుకి యీడ్చిన సంఘటనలో పోలీసుల చర్యలుగురించి జరుపుతున్న విచారణను స్పీకరు కాత్యాయనీగా వాయిదా వేశారు. కాసు జైలు నుండి విడుదల అయ్యేంతవరకు విచారణను వాయిదా వేయవలసిందిగా శ్రీ రాజనారాయణ టెలిగ్రాము పంపించాడని అందుచేత ఈ విచారణను వాయిదా వేస్తున్నానని స్పీకరు శ్రీ వి. జి. కోకా ప్రకటించారు.

కేంద్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిబంధనలు

సవరించాలన్న తీర్మానం వాయిదా

న్యూఢిల్లీ, సెప్టెంబరు 27

కేంద్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (సంప్రదింపుల) నిబంధనలను సవరించాలని సెప్టెంబరు 11 వ తేదీన లోక్‌సభలో ప్రవేశపెట్టిన తీర్మానాన్ని వచ్చే సమావేశానికి వాయిదా వేశారు.

ముంద్రా కుంభకోణం:

వివియన్ బోసుకమిటి నివేదికలోని అంశాలు

వెల్లడించడానికి హోంశాఖా మంత్రి శ్రీ పంత్ నిరాకరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 27

వివియన్ బోసుకమిటీ నివేదిక అంశాలను హోంశాఖా మంత్రి శ్రీ పంత్ నేడు లోక్‌సభలో వెల్లడించడానికి నిరాకరించారు.

ముంద్రా కంపనీ షాటాలు కొనడంలో జీవిత భీమాశాఖ్వారేమన్ ఉద్యోగుల పాత్రను విచారించడానికి ఈ కమిటీ నియమించబడింది.

కమిటీ నివేదిక సెప్టెంబరు 22 వ తేదీన తమకు అందినదనీ, ఇందుపై ప్రభుత్వం పరిశీలన జరుపుతోందనీ, అఖిల భారత ఉద్యోగుల నియమావళి ననుసరించి తగు చర్య తీసుకుంటామనీ శ్రీ పంత్ చెప్పారు. ఈ విషయంలో పబ్లిక్ సర్వీసు కమిషన్‌తో సంప్రదించవలసి రావచ్చునని ఆయన అన్నారు.

ఈ నివేదికపై చర్య తీసుకొన్న తరువాత సభవారికి నివేదిక ప్రతులను అందజేస్తామని అన్నారు ఇందుపై సభలో సభ్యుల ప్రశ్నల వర్షం కురిపించారు.

శ్రీరామకృష్ణన్: చాగ్లా కమిషన్ నిర్ణయాలకు వివియన్ బోసు కమిటీ అంగీకరించిందా? లేనిపక్షంలో బోసు కమిటీ నిర్ణయాల స్వభావం ఏమిటి?

హోంశాఖామంత్రి: ఇందు సంబంధించిన ఉద్యోగులు ఇంకా తమ సంజాయిషీలను యివ్వవలసి ఉన్నందున బోసుకమిటీ నిర్ణయాలను వెల్లడించడం న్యాయం కాదు. ప్రభుత్వం ఈ విషయం పరిశీలించాలి. అవసరమైతే పబ్లిక్ సర్వీసు కమిషన్‌తో సంప్రదించాలి.

శ్రీ ఆర్. ఆర్. మోరార్జీ: విచారణ కమిటీ నివేదికను గురించి పత్రికలలో పడిన విషయం ప్రభుత్వానికి తెలుసునా? పత్రికలలో పడిన విషయాలు నిజమేనా?

శ్రీ పంత్: పత్రికలలో పడిన వార్త అధికారయుతమైనదీ, ఖచ్చితమైనదీ కాదు.

శ్రీ హేమబారువా: కమిటీనివేదికలో మాజీ ఆర్థికమంత్రి (కృష్ణమాచారి)మీద నిశితవిమర్శలున్న విషయం తెలుసుకోవచ్చునా? ఈ విమర్శ యాదాలాపంగా చేసినదా. వాస్తవ విషయాలను ఆధారం చేసుకొని యిచ్చినదా?

శ్రీ పంత్: 'నిశితం' అన్నమాట మాత్రమే విన్నాను. అంతకంటె ఇంకేమీ వినలేదు

శ్రీ సంగన్న: వివారణ నివేదికకు సంబంధించిన ఉద్యోగులు తిరిగి సంజాయిషీ యివ్వడానికి అవకాశం యిస్తారా?

శ్రీ పంత్: ఈ దశలో ఈ విషయం చర్చించడం ఎంతవరకు ఉచితమో నేను చెప్పలేను.

శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి: ఆర్థికశాఖ కార్యదర్శి (శ్రీ హెచ్. ఎమ్. పటేల్) ముంద్రాకాంటాలకొనుగోలుకు సంబంధించిన వాస్తవ విషయాలన్నింటినీ ఆర్థికమంత్రికి తెలుపలేదని అందుకు సంబంధించిన బాధ్యతంతా తానే

(మిగతా 4వ పేజీలో)

అమెరికా విధానాలకు బహుముఖ ప్రాతికూల్యం

డల్లెస్, నిక్సన్‌ల ఆందోళన

వాషింగ్టన్, సెప్టెంబరు 27

క్విమోయ్, మట్సూదీవులు చైనాకు పోవటమంటే తూర్పు ఆసియాలో పశ్చిమ దేశాల ప్రయోజనాలన్నీ మంటగలిసి పోవటమేనంటూ అమెరికా ఉపాధ్యక్షుడు నిక్సన్ ప్రకటించారు.

తైవాన్‌నుంచి అమెరికా సేవలను ఉపసంహరిస్తే పశ్చిమ యూరప్ దేశాలకు చాలా నష్టం వాటిల్లుతుంది సుమా అని డల్లెస్ హెచ్చరించారు.

ఇది ఇలావుండగా క్విమోయ్ విషయంలో అమెరికా ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని విమర్శిస్తూ గత కొలది రోజులలోను నాలుగు వేలమంది అమెరికన్లు విదేశాంగ శాఖకు జాబులు వ్రాశారని 'న్యూయార్క్ టైమ్స్' ప్రకటించింది.

క్విమోయ్ విషయంలో అమెరికా అనుసరిస్తున్న విధానాన్ని విమర్శిస్తూ, యింటా బయటా బయలుదేరిన ఆందోళనకు ప్రక్క పుంతలకు మళ్ళించాలన్న ఉద్దేశంతో ఉపాధ్యక్షుడు నిక్సన్ జారీచేసిన ప్రకటనలో ఇలా పేర్కొన్నారు:

తైవాన్ జలసంధిలో యీ మధ్యకాలేర్పడిన సంక్షోభం క్విమోయ్, మట్సూ దీవులకు, తైవాన్ దీవికి మాత్రమే సంబంధించినది కాదు; తూర్పు ఆసియాలో పశ్చిమ రాజ్యాలకుగల స్థానం ఉంటుమా, ఊడతుమా అన్న సమస్య తైవాన్ సంక్షోభంలో యిమిడి వున్నది.

'న్యూయార్క్ టైమ్స్' పత్రికలో ప్రకటితమైన ఒక వార్తను ఉదాహరిస్తూ, నిక్సన్ తన ప్రకటనలో ఇలా పేర్కొన్నారు:

ఈమధ్య 'న్యూయార్క్ టైమ్స్' పత్రికలో ఒక వార్త పడింది అమెరికా విదేశాంగ శాఖకు గత కొలది రోజులలో వచ్చిన 5 వేల జాబులలోను సుమారు 80 శాతంలు లేఖలు క్విమోయ్ విషయంలో అమెరికా విధానాన్ని విమర్శిస్తూ వ్రాసినవేనని ఆ వార్త తెలుపుతోంది అమెరికా విధానం యుద్ధానికి దారితీసేదిగా వుందని కూడా ఆ లేఖలలో వివరించి పట్టు ఆపత్రిక తెల్పుతోంది. ఇదిలాగ ఆందోళనకరమైన వార్త అనిన్నిన్ అన్నాడు.

అమెరికా విదేశాంగమంత్రి విధానానికి తూట్లు పొడవడానికీ, దానిని నమ్ముచేయటానికీ విదేశాంగశాఖలోని ఉద్యోగులు కొందరు ప్రయత్నిస్తున్నారంటూ నిక్సన్ తనప్రకటనలో విమర్శించారు.

ఉత్తరాల సంఖ్యనుబట్టి కాక, వాస్తవిక పరిస్థితులను బట్టి అమెరికా విదేశాంగ విధానాలు నిర్ణయం కావాలని నిక్సన్ అన్నారు.

డల్లెస్ బెదరింపులు

బోస్టన్, సెప్టెంబరు 27

తైవాన్ దీవినుంచి అమెరికా తన సేవలను ఉపసంహరిస్తే ఎక్కువగా నష్టపడేది పశ్చిమయూరప్ దేశాలేనని అమెరికా విదేశాంగమంత్రి డల్లెస్ నేడు పేర్కొన్నారు.

అట్లాంటిక్ కూటమి రాజ్యాల ప్రతినిధుల సమావేశంలో ప్రసం

(మిగతా 4వ పేజీలో)

అమెరికా వాదనల నిజస్వరూపం

"పీపుల్స్ డెయిలీ" వివరణ

హాంకాంగ్, సెప్టెంబరు 28

అమెరికాప్రభుత్వం చైనాదేశంపై దాడికి క్విమోయ్, మట్సూ దీవులను ఆటస్థలంగా మార్చజూస్తున్నదని చైనా కమ్యూనిస్టుపార్టీ పత్రిక "పీపుల్స్‌డెయిలీ" తన సంపాదకీయంలో విమర్శించింది.

తైవాన్‌ను విముక్తిచేసే హక్కును చైనా ప్రజలు వదులుకోవాలని కోరుతున్న అమెరికా, అదే సమయంలో "ఆత్మరక్షణ" పేరిట తైవాన్ దీవిని బలపరచేందుకు ఆక్రమించుకొని వున్నదని ఆ వ్యాసంలో విమర్శించారు. అమెరికా వాదనను చైనా ఎన్నటికీ అంగీకరించబోదని ఆ పత్రిక స్పష్టం చేసింది.

తన దురాక్రమణ విధానాలకు వ్యతిరేకంగా ఇంటా బయటా బయలుదేరిన బహుముఖ విమర్శల నుంచి తప్పుకోటానికి వాస్తవ వాస్తవాలను అమెరికా మసుగుగా ఉపయోగిస్తున్నది.

లోగడ పదేపదే సందర్భాలలో అమెరికా చేసిన ప్రతిపాదనలన్నీ ఇప్పుడు వార్సాచర్చలలో చేస్తున్న ప్రతిపాదనలు మరింత ప్రమాదకరమైనవని పేర్కొంటూ ఆ పత్రిక ఇలా వ్రాసింది.

ఇంతకుపూర్వం తైవాన్‌ను విముక్తి చేసేందుకు చైనా ప్రజలు కలహాన్ని వదులుకోవాలని మాత్రమే అమెరికా వారించింది. కాని ఇప్పుడు క్విమోయ్, మట్సూ దీవుల తోలికి కూడా రావద్దని అమెరికా అంటోంది.

అమెరికా చిత్రిస్తున్నట్లు యుద్ధ విరమణకల్లా యుద్ధ ప్రమాదం తొలగిపోదు. యుద్ధ విరమణ ఆచరణలో యుద్ధానికి మాత్రమే దారితీస్తుంది అని 'పీపుల్స్‌డెయిలీ' వివరించింది.

విళంబినామ సంవత్సర
చాంద్రమాన భాద్రపదమాసం
బహుళ విదియ తె. 5-29
రేవతి సా. 4-23

విశాలాంధ్ర

సోమవారం 29 9 58
శకమాం. ఆశ్వయుజం 7 1880

తుంగభద్ర ఎగువ కాల్వ

తుంగభద్ర ఎగువ కాల్వ పథకాన్ని ద్వితీయ ప్రణాళిక నుండి కేంద్ర ప్రణాళికాసంఘం తొలగించే ప్రమాదం ఏర్పడింది. పార్లమెంటు సభ్యుడు, కమ్యూనిస్టు నాయకుడు శ్రీ తరిమెల నాగిరెడ్డిగారు వేసిన ప్రశ్నకు ప్రధానమంత్రిగారు సమాధానమిస్తూ ఈ పథకం ద్వితీయ ప్రణాళికలో చేర్చబడినప్పటికీ, తుదినిర్ణయం ఇంకా జరగలేదని, 'ఏ లెక్కన చూస్తే రాష్ట్రాల వారీ'గా ఈ కాల్వను నిర్మించాలని యోచిస్తున్నారని కేంద్ర నీటిపారుదలశాఖవారు తెలియజేశారు అన్న పెట్టిన ధనానికి తగినంత ప్రతిఫలం రాదేమోననే సందేహంకూడా ప్రభుత్వానికున్నదట.

నిరంతరం కరువుపాలవుతున్న రాయలసీమ రైతాంగానికి కొంతసౌకర్యం కలిగించే దృష్టితో తుంగభద్ర ప్రాజెక్టు పథకం తయారుపెట్టబడింది. బ్రిటిష్ ప్రభుత్వహయాంలో, 1861 లో ఒకసారి 1902 లో మరొకసారి పరిశీలనలు జరిగాయి. ఆంధ్ర ప్రాంతం ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలోఉన్న 1940,44 సంవత్సరాలలో మద్రాసు హైదరాబాద్, మైసూరు ప్రభుత్వాల మధ్య చర్చలు, నిర్ణయాలు జరిగాయి. తుంగభద్ర ప్రాజెక్టులో అంతర్భాగం. ఎగువ కాల్వ, దిగువకాల్వను తవ్వాలని, అందులో దిగువకాల్వ త్రవ్వకం తేలిక గనుక వెంటనే ప్రారంభించాలని అనాడు నిశ్చయించారు.

ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన పిమ్మట 1956 జూన్‌లో, ప్రణాళికా సంఘ ఉపాధ్యక్షులు శ్రీ వి. టి. కృష్ణమాచారి అధ్యక్షతను బెంగుళూరులో, మైసూరు ఆంధ్ర ప్రభుత్వ ప్రతినిధులు చర్చలు జరిపి, ఎగువ కాల్వ పథకాన్ని ఆమోదించారు. ఈ కాల్వద్వారా ప్రవహించే నీటిలో నూటికి 85 వంతులు మైసూరు రాష్ట్రానికి, 15 వంతులు ఆంధ్ర ప్రాంతం సంచుకోవాలని ఒప్పందం రుదిరింది. 1956 అక్టోబరు 2, గాంధీజయంతి నాడు ఎగువకాల్వ ప్రణాళికకు ప్రారంభోత్సవం కూడా జరిగింది.

ప్రారంభోత్సవం జరిగి సరిగా రెండేండ్లకు కూడా త్రవ్వకం ప్రారంభంకాని పథకాల్లోఎగువ కాల్వ ఒకటి అవుతుంది. ఈ పథకానికి మొత్తం ఖర్చు 20కోట్లు. అందులో ప్రభుత్వం 3 కోట్లు, కేటాయించగా ఇప్పటికి 10 లక్షలు మాత్రం ఖర్చయింది.

ఈ పథకాన్ననుసరించి, తుంగభద్రనుండి బయలుదేరిన ఎగువ కాల్వ మైసూరుప్రాంతమైన హోస్పేట, బళ్ళారితాలూకాలలో ప్రవహించి, అనంతపురం జిల్లాలో పెన్నఅహోబిలం వద్ద, పెన్నానదిలో కలుస్తుంది. ఆ ప్రాంతానికి పదిమైళ్ళ దిగువన రెగ్యులేటర్ కట్టి, కాలవల ద్వారా అనంతపురం, గుంతకల్, రాయదుర్గం, గుంతి, పెద్దవడుగూరు, అనంతపురం గుత్తి తాడిపత్రి తాలూకాలకు, కడప జిల్లాలోని పులివెందుల, జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, కమలాపురం తాలూకాలకు నీటిని సప్లయి చేయవచ్చును. ఈవిధంగా మొత్తం 2 లక్షల 80 వేల ఎకరాలకు నీటి వసతులను కల్పించటం సాధ్యమవుతుంది.

నిరంతరం కరువువాతబడే అనంతపురం కడప జిల్లాలకు ఇంతటి లాభం కలిగించే ఈ కాల్వను వెంటనే ప్రారంభించాలని ఆంధ్ర ప్రజలందరూ ఎంతో కాలంగా ఆందోళన చేశారు. అట్టి ఆందోళన ఫలితంగానే ద్వితీయ ప్రణాళికలో ఈ పథకం చేర్చబడింది. కాని ప్రస్తుతం జరుగుతున్న ప్రణాళిక పునఃపరిశీలనలో ఈ పథకం వాయిదా వేయబడే ప్రమాదం ఏర్పడింది.

శతాబ్దాలుగా క్షామబాధకు గురవుతున్న రాయలసీమ ప్రజలు ఈ కాల్వకొరకై ఎదురు చెన్నులు చూస్తున్నారు. ప్రభుత్వం కాల్వను త్రవ్వించి, వైతులు నీటి పన్నులను పూర్తిగా వినియోగించుకునేటట్లు చూడాలి. అందుకవసరమైన వౌకఅప్పులు ఎరువులు వంటి ఇతరసౌకర్యాలు, కలిగించాలి. అంతేగాని తగినంత ప్రతిఫలం రాదనే సాకుతో మొత్తం పథకాన్నే వాయిదా వేయడం ఏమాత్రమూ సరికాదు.

ఆంధ్ర ప్రజలందరూ రాజకీయ విభేదాలు లేకుండా ఏకమై కేంద్ర ప్రభుత్వంమీద ఒత్తిడి తెచ్చి ఎగువ కాల్వ పథకాన్ని ద్వితీయ ప్రణాళికలోనే ప్రారంభించేట్లు శ్రద్ధ వహించాలని విజ్ఞప్తిచేస్తున్నాం. ఆంధ్ర ప్రభుత్వంకూడా వెంటనే మేల్కొని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలని కోరుతున్నాం.

అమెరికారాయబారిపై లెబనాన్ ప్రధాని ఫిర్యాదు

బీరూట్, సెప్టెంబరు 27

లెబనాన్ కొత్తప్రధాని రషీద్ కరామా నేటి ఉదయం ప్రమాణస్వీకారం చేశారు. సభ్యత్వాన్ని ఆశించిన అమెరికా రాయబారి మెక్ క్లింటాక్‌ను కలుసుకొని సౌహార్దపైనంతి త్వరలో అమెరికా సేనలు లెబనాన్ నుంచి వైదొలగాలని లెబనాన్ కోరారు.

అంతకుముందు అమెరికా రాయబారి కొత్త విదేశాంగమంత్రి ఫిలిప్ తక్లాతో సమావేశం జరిపారు. తక్లా కూడా ఆయనతో సేనల ఉపసంహరణ వెంటనే జరగాలని చెప్పారు.

ఈ చర్చలను గురించి అధికారి ప్రకటన ఏదీ వెలువడలేదు. కాని సేనల ఉపసంహరణ విషయంలో లెబనాన్ ప్రభుత్వానికి అమెరికన్ అధికారులకూ భిన్నాభిప్రాయం ఏకీభావం ఉన్నదని దౌత్యవర్గాలవారంటున్నారు అయితే ఈ ఉపసంహరణ యేయే పద్ధతులలో జరగాలనేది సంప్రతింపుల ద్వారా తేలుతుందనీ, ఆ సంప్రతింపులద్వారే పొందగలిగినదంతా పొందగలమనీ వారంటున్నారు.

రషీద్ కరామా అమెరికా రాయబారిని కలుసుకోవడానికి కొంచెం ముందు అమెరికన్ ప్రతినిధి ఒకరు పత్రికలవారితో మాట్లాడుతూ అమెరికా సేనలు వైదొలగాలని లెబనాన్ ప్రభుత్వం కోరే పక్షంలో ఈ దేశ అంతర్గతపరిస్థితి ఎలా వున్నప్పటికీ మేము వైదొలగిపోగలమన్నారు.

ఒక నిర్ణీత తేదీలోగా వైదొలగాలని లెబనాన్ ప్రభుత్వం కోరితే మేం అలాగే పోతాం. అంతేకాని అంతర్జాతీయ పరిస్థితిని అంచనా కడుతూ కూర్చోబోము అని ఆయన అన్నారు.

పెంతగాన్ 14 వేలమంది అమెరికా సైన్యాన్ని లెబనాన్ నుంచి వెనక్కి తీసుకొనిపోయాక, మరి కొందరు భారీ ఇంజనీరింగు పరికరాలను తరలించుకొనిపోయే సన్నాహంలో వున్నారు.

ఇలా వుండగా మాజీ ప్రధాని సయ్యద్ సాయిబు సలాం తన అనుచరులకు లొంగిపోవలసిందిగా ఉత్తర్వు జేశారు. చామూన్ అధ్యక్షుడైన ఫలాంగీలు కొత్త కార్యక్రమాలు నిర్మించి కందకాలు తవ్వుతున్నారు.

నేడు ఫలాంగీలు చాలా బలమైన ఆయుధాలకోసం సోదాచేశారు. వాటిలో కొన్ని దౌత్యోద్యోగుల కార్లుకూడా వున్నాయి.

నగరంలోని కార్తుగడల నన్నింటిని తొలగించడానికి సైనిక బుల్‌డోజర్లు సిద్ధంగా వున్నాయి. బుధవారం రాజధానిలో స్థిరత్వానికి భంగం కలిగించేవారు తిరుగుబాటు చేయవలసి వస్తుందని అధికారులు హెచ్చరించారు.

అమెరికా పంపిన తగిన శాస్తి

చైనా ఉపప్రధాని హెచ్చరిక

హాంకాంగ్, సెప్టెంబరు 21

చైనాపై అమెరికా కనుక అణ్వస్త్రయుద్ధం ప్రారంభిస్తే, అయుధంతో పాటు ప్రాణ్యాదం మొత్తంగా తుడిచిపెట్టుకుపోగలదని చైనా ఉపప్రధాని నీ జంగ్ చెప్పినట్లు పెకింగ్‌లో "చైనా తొలి అణుశక్తి ఉత్పత్తి కేంద్రానికి" ప్రారంభోత్సవం జరిపిన సందర్భంలో హెచ్చరించారు.

ఈ రోజున అణ్వస్త్రాలు ఒక్క అమెరికావద్దనే కాక పాశ్చాత్య దేశాలవద్ద కూడా కావలసినన్నికలవని ఆయన వివరించారు.

చైనాలో అణువిద్యాభివృద్ధిని శాంతియుత ప్రయోజనాలకు ఉపయోగిస్తామని ఆయన అన్నారు.

చైనా ప్రజలు శాంతిని గాఢంగా వాంఛిస్తున్నారు. అయితే యుద్ధభేదరింపులకు గానీ, అణ్వస్త్రాల అదరింపులకు గానీ వారు జంకుటంలేదు అని ఆయన అమెరికాను హెచ్చరించారు.

లెబనాన్‌లో నేటికీ అమెరికా జోక్యం

బీరూట్, సెప్టెంబరు 27

లెబనాన్ అంతరంగిక వ్యవహారాలలో అమెరికా ఇప్పటికీ జోక్యం కల్పించుకొంటూనే వున్నదని ఆరోపిస్తూ మాజీ ప్రధాని, బీరూట్‌లో విప్లవకారుల రాయబారి సాయిబు సాయిబ్ సలామ్ నేడు ప్రకటన చేశారు.

బీరూట్‌లోని బ్రిటిషు రాయబార కార్యాలయోద్యోగులు మితవాద పక్షమైన ఫిలాంగిస్టు పక్షాన్ని బాహాటంగా ప్రోత్సహించుటంద్వారా లెబనాన్‌లో అల్లకల్లోలాలు రెచ్చగొట్టటానికీ, అమెరికా సేనలకు ఉపసంహరణ వాయిదాపడేటట్లు చేయటానికీ ప్రయత్నిస్తున్నారని కూడా ఆయన తన ప్రకటనలో ఆరోపించారు.

కొన్ని సేనల నిష్క్రమణ

లెబనాన్ నుంచి 1200 మంది అమెరికా సైనిక ఇంజనీర్లు నిన్న విమానాలలో పశ్చిమ జర్మనీకి వెళ్ళిపోయారని రాయిటర్ వార్తాసంస్థ తెలుపుతోంది.

స్వతంత్ర దేశంగా సైప్రస్

ఎథెన్స్, సెప్టెంబరు 27

ఐరాస హామీపై సైప్రస్‌లో కొంతకాలంపాటు స్వపరిపాలన ప్రభుత్వం ఏర్పాటుచేసి, ఆ పిమ్మట సైప్రస్‌ను స్వతంత్ర రాజ్యంగా రూపొందింపజేయాలని సైప్రస్ రాయబారుడు ఆర్చిబిషప్ మకారియోస్ నేడు బ్రిటిషు ప్రభుత్వానికి సూచించారు.

తూర్పాసియా సమస్యశాంతియుత పరిష్కారం

ఐరాస వర్గాల ఆశాభావం

ఐరాస, సెప్టెంబరు 26

తూర్పాసియా విషమ సమస్య శాంతియుతంగా పరిష్కారం కావలదనే ఆశ పరిశీలకుల నాటికన్నా ఇప్పుడు మరికొంత ఎక్కువగా ఉన్నదని బ్రిటిష్ విదేశాంగ మంత్రి సెల్విన్ లాయిడ్ నేడు పత్రికా విలేఖరులతో అన్నారు. అయితే శాంతియుతపరిష్కారాన్నే కోరుకున్నదనేది భ్రాంతం అని కూడా అన్నారు.

లాయిడ్ భోంతే ప్రతినిధి శ్రీ కృష్ణమీనన్‌తోనూ అరగంట సేపూ, అమెరికా విదేశాంగ మంత్రి డల్లెస్‌తో గంటన్నరసేపూ సంభాషణలు జరిపివచ్చిన తరువాతి విలేఖరులతో ఈ విషయం చెప్పారు. ఆ ఇద్దరితోనూ లాయిడ్ సమాలోచనలు జరపడం 24 గంటల్లో ఇది రెండవసారి.

చైనా ప్రభుత్వంవారి అభిప్రాయాలు కిష్టమీనన్‌కి బాగా తెలుసునని ఐరాస ప్రతినిధి వర్గాల్లో ఒక గట్టి అభిప్రాయం. డల్లెస్‌కు తాను సంతోషించినట్లు చేశారో వెల్లడిచేయడానికి లాయిడ్ నిరాకరించారు తన ప్రభుత్వంతో సమాలోచనలకై లాయిడ్ ఈవేళరాత్రి లండన్ వెళ్తున్నారు. కార్నేముందు ఆయన హామర్షోల్డ్‌తో కూడా మాట్లాడారు.

ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజి ఉద్యోగుల ప్రవర్తన

లోక్‌సభలో నిశిత విమర్శ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 27

ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజీలలోని ఉద్యోగులు నిరంకుశంగానూ, అమర్యాదకరంగానూ ప్రవర్తిస్తున్నారనీ, అందుచేతనే వీటిని రద్దుచేసి ఈపనిని ప్రజాస్వామిక సంస్థలకు అప్పగించడం మంచిదనీ నేడు లోక్‌సభలో నిరుద్యోగ సమస్యపై జరిగిన చర్చలో శ్రీ శ్రీధర్ మహతా అన్నారు.

నిరుద్యోగ సమస్య పరిష్కారానికి ఖచ్చితమైన చర్యలను తీసుకోవాలని ఈ తీర్మానంలో శ్రీ శర్మ కోరారు. భారతదేశానికి నిరుద్యోగ సమస్య కొత్తకాదనీ, ప్రతి బడుగు దేశంలోనూ ఈ సమస్య ఉందనీ ఆయన అన్నారు. కాని ఈదేశంలో గ్రామీణ ప్రజలు తరతరాలనుండి వస్తున్న వృత్తులను విడనాడుకొని అక్కడనుండి లేచిపోవలసి రావడం చాలా ఆందోళనకరమని అన్నారు నిరుద్యోగం నానాటి పెరుగుతోందే గాని తగ్గకపోవడం లేదన్నారు. ఈ సమస్యను ఆహార సదుపాయతలతో అన్నిపక్షాలు కలిసి పరిష్కరించాలనీ, అంతేగాని ప్రణాళికా సంఘానికో, కార్మిక శాఖామంత్రికో విడిచిపెట్టడం సరిగాదనీ అన్నారు.

ఈ సమస్య పరిష్కారానికి యింకా తీవ్రంగా ఆలోచించాలనీ, యింకా తీవ్రమైన చర్చలను తీసుకోవాలనీ అన్నారు ఇంతేకాక ప్రభుత్వం నిరుద్యోగ సమస్యనుగురించి తీసుకున్న సమగ్ర లెక్కలు సమస్య నిజస్వరూపం తెలుసుకోడానికి ఏ మాత్రం సరిపోదనీ యింటింటికి పోయి నిరుద్యోగుల సంఖ్యను వివరించాలనీ అన్నారు.

తమ పేర్లు నమోదు చేయించుకొనేందుకు వచ్చే అభ్యర్థులను అమర్యాదకరంగా చూడటానికి యీ ఎంప్లాయ్‌మెంటు ఎక్స్ఛేంజీలు ప్రఖ్యాతి కలిగి యున్నాయని శ్రీ శర్మ అన్నారు ఇవి నిరుద్యోగ్యానికి చిహ్నాలనీ, అమర్యాదకర ప్రవర్తనకు మూల కేంద్రాలవుతున్నాయని అన్నారు. అంగుచేత ఈ ఎంప్లాయ్‌మెంటు ఎక్స్ఛేంజీలను రద్దుచేసి వీటిపని పంచాయితీలకు ఇతర ప్రజాస్వామిక సంస్థలకు, యూనియన్ బోర్డులకు సైతం అప్పగించవచ్చునన్నారు ఇంగులో నియమించిన ఉద్యోగులు నిర్వహించలసిన పనులను సరిగా నిర్వహించడంలేదన్నారు.

ఉద్యోగ అవకాశాలను హెచ్చించడానికి ప్రభుత్వం యంత్రాలు వేస్తున్నందుకు హర్షించవలసిందే. కాని అనుకున్న లక్ష్యాలకు, ఫలితాలకు ఎప్పుడూ లంకెకు ఉండటం లేదన్నారు పాంతీక ప్రణాళిక విషయంలో తప్పితే ఉద్యోగ నిరసనకాలం అయిపోయినతర్వాత ఉద్యోగుల గడువు పొడిగించకూడదని అన్నారు.

ఈ తీర్మానంపై చర్చ వచ్చే సమావేశంలో కొనసాగుతుంది.

ప్రపంచంలోకల్లా చిన్న రిపబ్లిక్ అయిన కాస్టారికాలో అశాంతర పరిస్థితి ఏర్పడినట్లు ప్రకటించారు.

స్విమోయ్‌పై చిన్ని రాజ్యం ఉద్భవం

ఢిల్లీ, సెప్టెంబరు 27

స్విమోయ్‌పై ఏమూలనుండో కొంగ్‌కాంగ్ సేనలకు ఆయుధాలు, ఆహారపదార్థాల సరఫరా జరుగుతున్నదని చాంగ్ మాటాడుతూ ఆరోపించే నిమిత్తం చైనా సరిహద్దుల బాబ్బులు మళ్ళీ ఉధృతరూపంలో పాకుతున్నట్లు వార్తలు తెల్పుతున్నాయి.

స్విమోయ్‌పీఠులలో కొమింటాంగ్ మందుగుండు సామగ్రి, ఆహార పదార్థాల నిల్వలు తగ్గిపోతూ తగ్గిపోతూ వున్నాయని కొమింగ్ టాంగ్ వర్గాలవారు అంటున్నారు.

అమెరికా పంపిన తగిన శాస్తి

చైనా ఉపప్రధాని హెచ్చరిక

హాంకాంగ్, సెప్టెంబరు 21

చైనాపై అమెరికా కనుక అణ్వస్త్రయుద్ధం ప్రారంభిస్తే, అయుధంతో పాటు ప్రాణ్యాదం మొత్తంగా తుడిచిపెట్టుకుపోగలదని చైనా ఉపప్రధాని నీ జంగ్ చెప్పినట్లు పెకింగ్‌లో "చైనా తొలి అణుశక్తి ఉత్పత్తి కేంద్రానికి" ప్రారంభోత్సవం జరిపిన సందర్భంలో హెచ్చరించారు.

ఈ రోజున అణ్వస్త్రాలు ఒక్క అమెరికావద్దనే కాక పాశ్చాత్య దేశాలవద్ద కూడా కావలసినన్నికలవని ఆయన వివరించారు.

చైనాలో అణువిద్యాభివృద్ధిని శాంతియుత ప్రయోజనాలకు ఉపయోగిస్తామని ఆయన అన్నారు.

చైనా ప్రజలు శాంతిని గాఢంగా వాంఛిస్తున్నారు. అయితే యుద్ధభేదరింపులకు గానీ, అణ్వస్త్రాల అదరింపులకు గానీ వారు జంకుటంలేదు అని ఆయన అమెరికాను హెచ్చరించారు.

తైవాన్ పరిస్థితిలో కొంత మెరుగు

లాయిడ్ అభిప్రాయం

లండన్, సెప్టెంబరు 27

పరిశీలనకు లక్షితం ఉన్నంత విషమంగా తైవాన్ ప్రాంతంలో పరిస్థితి ఇప్పుడు లేదనీ, ఆ పరిస్థితిలో కొంత మార్పు వచ్చిందనీ బ్రిటిష్ విదేశాంగమంత్రి సెల్విన్ లాయిడ్ న్యూయార్క్‌లో బ్రిటిష్ జనరల్ అసెంబ్లీలో పాల్గొన్న, కేడిక్కడకు తిరిగివచ్చినసందర్భంలో చెప్పారు.

అయితే అక్కడి పరిస్థితి ఏక్షణంలోనైనా మళ్ళీ విషమించే ప్రమాదం కలదనికూడా ఆయన హెచ్చరించారు.

తూర్పు ఆసియా పరిస్థితిపై సెల్విన్ లాయిడ్ న్యూయార్క్‌లో సోవియటు విదేశాంగమంత్రి గ్రోమికో, భారత రక్షణమంత్రి కృష్ణమీనన్, ఐరాస ప్రధాన కార్యదర్శి హామర్‌షోల్డ్, అమెరికా విదేశాంగ మంత్రి డల్లెస్ మున్నగువారితో చర్చలుజరిపినట్లు పాత్రికేయులకు విదితమే.

సవచైనా ప్రాతినిధ్య సమస్య

సవచైనాకు కనుక ఐరాసలో ప్రాతినిధ్యం కలగితే, కొన్ని దేశాలు ఐరాస నుంచి వైదొలగే అవకాశం కలదని లాయిడ్ అన్నారు.

చైనా ప్రభుత్వంతో చాంగ్ రహస్య చర్చలు

లండన్, సెప్టెంబరు 23

కొమింగ్‌టాంగ్ ప్రభుత్వం ఇటీవలనే చైనా ప్రభుత్వంతో రహస్య సంప్రతింపులు సాగించినదనీ, ఈ సమాలోచనలు హాంగ్ కాంగ్‌లో జరిగిన దని "యిల్లస్ట్రేటెడ్ గ్రాఫ్" పత్రిక న్యూయార్కు విలేఖరి తెల్పుతున్నాడు.

చాంగ్-చై-షేక్ ప్రతినిధులు ఒక వైపున హాంగ్ కాంగ్‌లో చైనా ప్రభుత్వంతో రాయబారాలు సాగిస్తున్న సమయంలోనే, చైనా తీర ప్రాంతంలోని స్విమోయి ద్వీపసమూహానికి కొమింగ్‌టాంగ్ ఆదనపు సైనికులను విపరీతంగా చేరవేసినదనీ, దానితో ఆ సంప్రతింపులు కన్నమైన పని అ విలేఖరి వివరించాడు.

ఈ సంప్రతింపులు భిన్నమైన ఎన్నటికీ స్విమోయ్ ద్వీపంపై చైనా మరల దండెత్తడానికి అవకాశం కల్పించగలవని కూడా ఆ విలేఖరి వ్రాస్తున్నాడు.

దేశం ఎగుమతులు పెంచుకోవడానికి వీలులేని కారణం కనుక ప్రణాళికలో కోతపెట్టవలసిన్నదేనని కేరళ సర్వనాశ శ్రీ బూస్గుల అన్నారు.

బెంగాల్లో ఉన్నతోద్యోగుల పదుపుప్రవృత్తి వ్యాపారం

కాంగ్రెసు శాసనసభ్యులుకూడా యీవ్యాపారంలో ఉన్నట్లు వెల్లడి

కలకత్తా, సెప్టెంబరు 27

పశ్చిమబెంగాల్‌లో సంగరవాణాను, పదుపుప్రవృత్తి వ్యాపారాన్ని సాగించుతున్నవారిలో అనేకమంది ప్రభుత్వ ఉన్నతోద్యోగులు, కాంగ్రెసుకు చెందిన ఒక పార్లమెంటు మాజీ సభ్యుడు, ఒక శాసనసభ్యుడు ఉన్నట్లు అవినీతి నిర్మూలనాశాఖ ప్రత్యేక ఉద్యోగి శ్రీ నవగోపాల్‌దాస్ ఐ. సి. ఎస్. జరిపిన విచారణలో బయటపడింది.

రాష్ట్రమంత్రులలో ఒకరైన శ్రీ హరణ్ కాంతిఘోష్‌కు చెందిన దినపత్రిక 'యుగాంతర్'లో ఈనివేదికను గురించిన వార్త ప్రచురించారు.

ఆహార విచారణ కమిటీకి శ్రీహరణ్ కాంతిఘోష్ అధ్యక్షుడుగా పనిచేశారు. ఆహార విచారణ కమిటీనివేదిక బైటపడటంతో రాష్ట్రంలో పెద్ద సంచలనం కల్గిన సమయంలోనే ఈ నివేదిక విశేషాలు కూడా వెలుగులోకి రావడం మరింత సంచలనానికి కారణమైంది.

నిబిపూర్‌లోని బొటానికల్ గార్డెన్స్ ఉన్నతోద్యోగి ఈ సంగరవాణా, అవినీతి వ్యాపారాల్లోముఖ్య కథానాయకుడని నివేదికలో పేర్కొనబడింది. పశ్చిమబెంగాల్ ప్రభుత్వ సహాయ కార్యదర్శి; జిల్లా మేజస్ట్రేట్లుగా వున్న ఇద్దరు ఐ. సి. ఎస్. అధికారులు, ముగ్గురు ఐ. పి. ఎస్. అధికారులు ఇతనికి సహాయకారులుగా వున్నారట. ఈ ఐసి. ఎస్. అధికారులలో ఒకరు కలకత్తా పోలీసు డిప్యూటీ కమిషనర్ సా మొన్న మొన్నటివరకు పనిచేసినవారు. ఈ ముగ్గురు ఐ ఎస్.ఎస్ అధికారులు, ఒక పార్లమెంటు మాజీ సభ్యుడు (కాం) ఒక శాసన సభ్యుడు (కాం) అనేకమంది సహాయ ఉద్యోగులు కూడా ఈ వ్యాపారంలో వున్నారు.

వీరు తూర్పు పాకిస్తాన్ నుండి వచ్చిన శరణార్థులకు చెందిన యువకులను సంపాదించి, అందమైన భవనాల్లో ఉంచి ఉన్నతోద్యోగులకు, ఇతర పలుకుబడి గల వ్యక్తులకు వారిని అప్పగించుతారు. ఇందుకు ప్రతిఫలంగా వారినుండి అనేకరకాల ప్రయోజనాలను ఈ పెద్దమనుష్యులు పొందుతారు. ఈ విధంగా యువకుల మాంసాలను పణంగా పెట్టడంతోనే వీరు పొందే ప్రయోజనాలలో కొంతమంది ఉద్యోగుల బదిలీలను కొట్టివేయడం, ట్రాన్సులకు, బస్‌లకు పర్మిట్లు యిప్పించడం, రైలువాగన్లను లోడ్‌చేసే దొంగలకు రక్షణ, దొంగ రవాణాదారులకు, కాంట్రాక్టులకు రక్షణ మొదలైనవి కొన్ని తద్వారా వీరు మింజుకు పెద్దమనుష్యుల ముసుగులో కాలసినంత డబ్బు అర్జిస్తారు.

ఉన్నతోద్యోగులు, పెద్ద మనుష్యుల మూలా 1952 నుండి ఈ సుర్మార్గవృత్తిని కొనసాగించుతున్నట్లు గా పోలీసుశాఖకు పత్రమానం ఉన్నట్లు నివేదికలో పేర్కొనబడింది. అయినప్పటికి ఇంతవరకు ఎట్టి ఖచ్చితమైన చర్య తీసుకోలేదు.

ప్రభుత్వం ఈ నివేదికపైఎటువంటి చర్య తీసుకోనేది ఇంకా తెలియలేదు. ఖచ్చితంగా ప్రభుత్వం చర్య తీసుకుంటే చాల ముఖ్యఉద్యోగులు ఇందులో ఉన్నారు గనుక చాలా తీవ్రపరిణామాలకే దారితీస్తుందని అంటున్నారు. ఆ కారణంచేతే మంత్రివర్గం నివేదికపై తీవ్రచర్య తీసుకోవడానికి జంకుచున్నదని అభిప్రాయవర్గాలద్వారా తెలుస్తోంది

(పి. టి. ఐ)

రామమోహన్ రాయ్ వర్ధంతి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 27

భారత సాంఘిక సంస్కర్త, విద్యకు జనకుడు రాజా రామమోహన్ రాయ్ 125 వ వర్ధంతి సభ నేడిక్కడ సైతభరంగా జరిగింది. భారత ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎస్. ఆర్. దాస్, రాజా మహేంద్ర ప్రతాప్ కడితరులు రాజా రామమోహన్‌రాయ్ నవ భారత సాంఘిక, మత సంస్కర్తలలో అగ్రగణ్యుడని అన్నారు.

ఢిల్లీ మేయరు శ్రీ మతి అరుణ అసఫాలీ సభ కధ్యక్షత వహించారు. రామమోహన్ రాయ్ స్మారక చిహ్నంగా ఢిల్లీలో ఒక భవనం, ఒక పాఠశాల నిర్మించడానికి గాను నిధి వసూలు చేస్తున్నారు. ఈ వసూళ్లకు శ్రీ ఎస్. ఆర్. దాస్ ప్రారంభోత్సవం చేశారు.

శ్రీ వావిలాల పాదయాత్ర

హైదరాబాదు, సెప్టెంబరు 28

శాసనసభ్యుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు తమ సొంత నియోజకవర్గమైన నల్లెనపల్లి తాలూకాలో అక్టోబరు 2 వ తేదీనుంచి 'పాదయాత్ర' ప్రారంభిస్తారు.

అభ్యుదయకరమైన భూసంస్కరణలకోసం, పేదలకు భూములు పంచేటట్లు ప్రభుత్వంపై ఒత్తిడితెచ్చేందుకు రెండో పంచవర్షప్రణాళికకు సంబంధించిన పథకాలను గురించి ప్రజలకు వివరించి, వారిని సమీకరించేందుకు తాను పాదయాత్రను ప్రారంభిస్తున్నట్లు శ్రీ వావిలాల తెలుపుతున్నారు.

బకింగ్‌హామ్ కాలువ అభివృద్ధికార్యక్రమం

కేంద్ర మంత్రి వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 27

ఒరిస్సా, ఆంధ్ర, మద్రాసు, కేరళ, మైసూరు, తదితర ప్రాంతాల్లో జలమార్గాల అభివృద్ధి విషయమై నియమించిన గోఖలే కమిటీ వారి తాత్కాలిక నివేదికను ప్రభుత్వానికి సమర్పించారు.

లోక్‌సభ సభ్యుడు సర్దార్ ఇక్బాల్ సింగ్ అడిగిన ప్రశ్నకు కేంద్ర రవాణా, రహదారులశాఖ మంత్రి శ్రీ రాజబహదూర్ సమాధానం చెబుతూ, ఈ ప్రాంతాలలో వివిధ పథకాలలో ప్రయాణ సౌకర్యాలు, ఇతర అంశాలను ఈ కమిటీ విచారణ జరిపారని అన్నారు. వచ్చే నెల 15 వ తారీకు, యు. పి. లో కమిటీ పర్యటించనున్నదని తెలిపారు.

మద్రాసు-ఆంధ్ర రాష్ట్రాలగుండా పోయే బకింగ్‌హామ్ కాలువ అభివృద్ధి విషయమై ఈ కమిటీ ప్రతిపాదించిన సిఫారసులు చేసిందా అని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ తంగమణి అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం యిస్తూ మద్రాసు, ఆంధ్ర ప్రభుత్వాలు బకింగ్‌హామ్ కాలువను డ్రెడ్జర్లతో త్రవ్వించాలని కమిటీ సూచించినట్లుగా తెలియజేశారు.

'భారతి సంఘం'

భారతదేశ భాషా సంఘం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 27

భారత రాజ్యాంగ చట్టంలో పేర్కొన్న 14 భాషలకు సంబంధించిన "భారతి సంఘం"కి ప్రారంభోత్సవం డిసెంబరు 21 వ తేదీన జరుగనున్నది. దీనికి ఉపరాష్ట్రపతి రాధాకృష్ణ ప్రారంభోత్సవం చేస్తారు.

పారిశ్రామిక పెట్టుబడి సంస్థ 1957-58 లో రు 28 లక్షల లాభం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 27

పారిశ్రామిక పెట్టుబడి సంస్థకు 1957-58 లో సుమారు రు 28 లక్షల నికరలాభం వచ్చిందని అధ్యక్షుడు శ్రీ కె. ఆర్. కె. మీనన్ సంస్థ వార్షిక సభలో నేడిక్కడ అన్నారు. పది సంవత్సరాల క్రితం ఈ సంస్థ ప్రారంభమైన తరువాత ప్రభుత్వానికి 5 లక్షల 45 వేలు తిరిగి జమకట్టగల్గిందని అన్నారు.

సంస్థ రిజర్వునిధి 5½ లక్షలనుండి ఈయేడు 17 లక్షల వరకు పెరిగిందనికూడా అన్నారు ఈ సంస్థ మార్కెట్‌నుండి రు. 4 కోట్ల 56 లక్షల రుణం సేకరించిందనీ, ఈ సంవత్సరంకూడా తిరిగి ఇటువంటి రుణం సేకరిస్తామనీ అన్నారు

సంస్థ పెట్టుబడులలో ఎక్కువ భాగం పంచదార పరిశ్రమకు ఆతరువాత కాగితం, సిమెంటు పరిశ్రమలకు యివ్వబడినవని అన్నారు పంచదార పరిశ్రమలో ఎక్కువ సహకార పంచదార ఫ్యాక్టరీలకే యివ్వబడిన న్నారు.

అమరావతిలో బుద్ధధాతు నిక్షేపం

గుంటూరు, సెప్టెంబరు 27

అమరావతి శిథిలాల తవ్వకాలు సాగిస్తూఉండగా బుద్ధధాతు నిక్షేపాలు కల అయిదుస్ఫటికపు భరిణలు దొరికాయి. ఈ భరిణలలో బుద్ధ అస్థికలతో పాటు బంగారుపూలు కూడా ఉన్నాయి.

రాతితో తయారైన మూతతో ఈ అయిదుభరిణలూ భద్రంగావున్నాయి. ఇందులో నాలుగు చతురస్రాకారంలో ఉన్నాయి. అయిదవది పెట్టాలా ఉన్నది.

పురాతత్వశాఖ రిపోర్డ్ జాయింటు డైరక్టరు జనరల్ శ్రీ టి. ఎన్. రామచంద్రన్, నాగార్జునకొండ తవ్వకాలను నిర్వహిస్తున్న డాక్టర్ రావు ప్రోలు సుబ్రహ్మణ్యంగార్లు ఇక్కడ తవ్వకాలను పర్యవేక్షిస్తున్నారు.

అమెరికా అధ్యక్షునికి కొత్త సలహాదారు

వాషింగ్టన్, సెప్టెంబరు 27

అమెరికా అధ్యక్షుని సలహాదారు పదవికి హెర్బర్ట్ అడమ్స్ రాజీనామా యిచ్చినప్పటికీ ఏర్పడిన ఖాళీని భర్తీచేయడానికి ఐసెన్‌హోవర్ ఈ నెల 2 వ జనరల్ విల్టన్ పర్సన్స్‌ను నియమించారు.

మేజర్ జనరల్ విల్టన్ పర్సన్స్ ఐసెన్‌హోవర్ సన్నిహితమిత్రులలో ఒకరు.

ఒంగోలు మున్సిపల్ కార్మికుల విజయం

ఒంగోలు, సెప్టెంబరు 25

ఒంగోలు మున్సిపాలిటీవారు ఈనెల 25 నుండి 10 మంది మున్సిపల్ కార్మికులను రిట్రెంచిస్తూ లోగడ జారీచేసిన ఉత్తర్వును ఉపసంహరించుకొని వారి పదవీకాలం పర్మినెంటుగా పొడిగించారు. అందుకల్లా మున్సిపల్ కార్మికసంఘం నేడు సమావేశమై తమ సమ్మెనోటీసును ఉపసంహరించుకొన్నారు.

ఒంగోలు మునిసిపల్ కార్మికులు 10 మంది పనివారలను యీనెల 25వ తేదీ నుండి తీసివేయుటకు నిర్ణయించి నోటీసులు జారీచేయడం, అందుపై యూనియన్ బాధ్యులు చైర్మన్ గారితో జరిపిన సంప్రదింపులు విఫలమగుటవలన ఈ ఉత్తరువు ఉపసంహరించుకొనే వరకు సమ్మెచేయుదునని కార్మికులు మునిసిపల్ అధికారులకు సమ్మెనోటీసు ఇచ్చిన విషయం పాఠకులకు విదితమే.

మునిసిపల్ కార్మికసంఘం సమ్మె నోటీసు యిచ్చిన అనంతరం పట్టణములోని పెద్దలను కలసికొనుటద్వారా కరపత్రములు, సభలు, పూలేగింపుల ద్వారా ప్రజల సానుభూతి సంపాదించింది.

పట్టణ పెద్దలు, జిల్లాలేబరు ఆఫీసరు, కలుగజేసికొనిన ఫలితంగా చైర్మనుగారు కార్మికుల కోర్కెలు అంగీకరింపక తప్పలేదు. తుదకు కార్మికులను తిరిగి ఉద్యోగంలో నియమిస్తూ హెల్తు ఆఫీసరుగారు హుకుంలు జారీచేశారు. అందుపై పనివారు నేడు జరగబోయే వారీ సమావేశమై తమ కోర్కె నెరవేరినందున సమ్మె ఉపసంహరించుకుంటూ తీర్మానం చేశారు.

కేటి సాయంత్రం బ్యాండువాయిద్యాలు, విచిత్రవేషాలు, డ్యాన్సులతో తమ విజయానికి ఆనందాన్ని వెలిబుచ్చుచూ పట్టణమంతా పురోగింపు జరిపి, తమ కోర్కెలు నెరవేరినందున సమ్మె నిలిపివేయబడిన విషయం ప్రకటించిరి. తదనంతరం తమ కార్యాలయమువద్ద సభజరిపి తమన్ని బలపరచి స్ట్రైక్ గారవించిన వర్తకులకు తీసికొనివచ్చి తమకు సహాయపడిన పట్టణ పెద్దలకు, పురప్రజలకు అభినందనాలు తెలిపారు.

ఆదోని హైస్కూలుపై కాంగ్రెస్‌వారి దాడి

ఆదోని, సెప్టెంబరు 24

ఈనెల 18 వ తేదీన ఆదోని వీరశైవ కన్నడ హైస్కూలుపై కోట్ని నియోజక వర్గ యం. ఎల్. ఎ. శ్రీ టి. జి. తిమ్మయ్య (కాంగ్రెస్) గారి తమ్ముడు శ్రీ కృష్ణమూర్తి 50 మంది గూండాలతో వచ్చి దాడి చేశారు. స్కూలులోని సామానంతా బయట పడవేసి, పైకప్పునంతా ఊడదీశారు. ఫలితంగా 400 మంది విద్యార్థులకు విద్యారహితులు లేకుండా చేశారు. 10 మంది ఉపాధ్యాయులకు, స్కూలు సిబ్బందికి ఉద్యోగం లేకుండాచేశారు. ఈచర్య పట్ల పట్టణ ప్రజలు ఆగ్రహించుకుంటున్నారు. ప్రభుత్వం ఈ గూండాలపై తగు చర్య తీసుకోవాలని నిజాయితీగల వారు కోరుతున్నారు. (సి. వి.)

తేడియో

మంగళవారం సెప్టెంబరు 30

విజయవాడ

ఉదయం: 6.40 భక్తిరంజని: ఆధ్యాత్మిక రామాయణకీర్తనలు; 7.15 షేక్ చినమౌలా సాహెబ్: నాదస్వరం; 7.45 సంగీతశిక్షణ; మధ్యాహ్నము: 1.0 హైదరాబాద్ నుండి రికార్డు; 1.30 సెమ్మంగుడి శ్రీనివాస అయ్యర్; సాయంత్రం: 6.15 గ్రామస్థులకు; 7.15 గ్రామస్థులకు; 7.40 త్యాగరాజ పంచరత్న కీర్తనలు; 8.30 అభ్యుదయపథము: ప్రశ్నోత్తర కార్యక్రమము; 8.40 సుగమసంగీత్; 9.15 సాహిత్యనందిని; 10.0 షేక్ చినమౌలాసాహెబ్: నాదస్వరం; 10.30 సమాప్తి.

హైద్రాబాద్

ఉదయం: 7.15 విజయవాడనుండి రికా; మధ్యాహ్నం: 1.0 మహిళా సమాజం; 1.30 వాద్యగోష్ఠి: నిలయ విద్వాంసులు; 2.20 సుగమసంగీత్; సాయంత్రం: 6.15 గ్రామసీమ; 7.15 గ్రామసీమ; 7.45 శ్రోతల ఉత్తరాలకు జవాబులు; 7.50 భక్తిసంగీతము; 8.0 జబిద్ లతీఫ్: సితార్; 8.30 పి. చెల్లప్ప; 10.0 జబిద్ లతీఫ్: సితార్; 10.30 సమాప్తి.

మద్రాసు (బి)

ఉదయం: 7.15 వాద్యసంగీతం; మధ్యాహ్నము: 12.0 కార్మికులకు (రికార్డులు); 1.40 గీతమంజరి; 2.0 ఆకాశవాణి రికార్డులు; సాయంత్రం: 6.15 గ్రామస్థులకు; 7.15 గ్రామస్థులకు; 7.30 తిరుచ్చినుండిరికా; 9.15 నాటిక (రికార్డులు); 10.0 భక్తితరంగ: వి. రంగనాయకి; 10.30 సమాప్తి.

వెలువడింది

బాలకవి శరణ్యం

రచన: గిరుగు రామమూర్తి

వెల: రు. 4.00 (పోస్టేజి అదనం)

ప్రచురణ

విశాలాంధ్ర ప్రచురణాలయం, విజయవాడ-2.

పీపుల్స్ బుక్ హౌస్, హైద్రాబాద్.

కర్నూలు అభ్యుదయ కళాసమితి పోటీలు

కర్నూలు, సెప్టెంబరు 25

కర్నూలు "అభ్యుదయ కళాసమితి" వారు అక్టోబరు నెల 18, 19, 20 తేదీలలో సాంస్కృతికోత్సవాలను జరుపుటకు నిశ్చయించారు. ఈ సందర్భంలో సమితి తరపున సాహిత్య, సంగీత, చిత్రలేఖనములలో పోటీలు జరుపనున్నారు.

పోటీ అంశములు: (1) సాహిత్యము: (అ) కథానిక రచన, (ఆ) నాటిక రచన; (2) సంగీతము: (అ) గాత్రము, (ఆ) వీణ; (ఇ) ఫిడేలు; (3) చిత్రలేఖనము.

వివరములకు అధ్యక్షులు, "అభ్యుదయ కళాసమితి" 15/42, మునిసిపల్ హాస్పిటల్ రోడ్డు, కర్నూలుకు వ్రాసి తెలుసుకొనవచ్చునని సమితి కార్యదర్శి శ్రీ ఎ. కోదండరామయ్యగారు వ్రాస్తున్నారు.

రాష్ట్ర రజకసంఘ రాయబారం

తెనాలి, సెప్టెంబరు 22

ఈనెల 11 వ తేదీన హైదరాబాదులో ఆంధ్రరాష్ట్ర రజక సంఘాధ్యక్షులు శ్రీ పెనుమాక శ్రీరాములుగారు, ఆంధ్రప్రదేశ్ శాసనసభా ప్రతిపక్ష ఉపనాయకులు శ్రీ రావి నారాయణరెడ్డిగారు సాంఘిక సంక్షేమ శాఖామంత్రి సంజీవయ్యగారిని కలుసుకొని రజకుల సమస్యలపై మెమొరాండం సమర్పించారు. మంత్రిగారు రాయబారవర్గం వారు చెప్పినదంతా సావధానంగా విని సత్వరచర్యలు తీసుకొంటామనియూ, త్వరలో తెనాలి మరలా ఒకసారి కలుసుకొన్నట్లయితే తాము తీసుకొన్న చర్యలను వివరించు తామనియు తెలియజేశారు.

సహకార సంఘాలలో ఎరువుల బ్లాక్ మార్కెట్

బాపట్ల, సెప్టెంబరు 25

బాపట్ల తాలూకా రైతుసంఘ కార్యకర్తల జిల్లాలోని ఎరువుల పంపిణీలో జరుగుతున్న అక్రమాలను నిరసిస్తూ వీటిని వెంటనే అరికట్టాలని తీర్మానించింది.

కార్యకర్త సమావేశం ఈ నెల 22 న ఇక్కడ జరిగింది. వారి తీర్మాన పాఠమిది:

వైశాఖ రైతాంగం వ్యవసాయ సంక్షోభాలలోనే గాక పుష్కలత్తిలో గొప్పవిజయాన్ని సాధించి పెనుకబడ్డ వేళల రైతాంగానికి ఆదర్శప్రాయంగా నిలచినందుకు తాలూకా రైతుసంఘం అభినందనలు తెలియజేస్తూ, వైశాఖ రైతాంగ విజయాలను తమ్ముచేయుటకు కుట్రలు పన్ని, యుద్ధాన్ని రెచ్చగొడుతున్న అమెరికన్ సామ్రాజ్యవాదుల చర్యలను ఖండించింది.

అమోనియా సల్ఫేట్ మొదలగు రసాయనిక యెరువులను, వ్యవసాయ అప్పులను ప్రభుత్వం జిల్లా ప్లానింగ్ కమిటీద్వారా రైతాంగమునకు సక్రమంగా అందించే యేర్పాట్లు చేయునందుకు తాలూకా రైతు కార్యవర్గం తన అసంతృప్తిని వెలుబుచ్చుతున్నది. జిల్లా కోఆపరేటివ్ స్టోర్సు వారు పక్షపాతంతో అమోనియా పంపిణీకి నియమించిన స్థానిక సొసైటీలు అమోనియాను దొంగ మార్కెట్‌లో అమ్ముకొంటూ రైతాంగమునకు తీరని ద్రోహం చేస్తున్నాయి. నిడుబ్రోలు సొసైటీ కార్యదర్శి బస్తాకు రు 2 ల అదనంగా రైతులనుండి, కమీషన్ చేసినట్లు మానుపట్టి, గరికపాడు, మొదలగు సొసైటీలు దొంగ మార్కెట్‌లో అమ్ముకొంటున్నట్లు వచ్చిన రిపోర్టులను విని, వ్యవసాయశాఖ ఆఫీసులో అప్పులను సరిగా యివ్వక రైతాంగమును పదే పదే తిప్పి లంచాలను పద్ధతిగా చేసిన పరిస్థితులను తెలిసికొని తాలూకా రైతుసంఘం ఆందోళన చెందింది. ఈ రాబందుల రోసిడీపై జిల్లా ప్లానింగ్ కమిటీ, ప్రభుత్వం విచారించి తగు చర్యలు తీసుకోవాలనీ, రైతులకు జరుగుతున్న అన్యాయమును అరికట్టి యెరువులు, అప్పులు సరిగా అందేటట్లు చూడాలని కోరుతూ తీర్మానించింది.

గ్రామ కమ్యూనిస్టు సభలు

పొల్వంచ, సెప్టెంబరు 11

ఖమ్మంజిల్లా పొల్వంచ తాలూకా ముత్తబండ గ్రామ కమ్యూనిస్టుపార్టీ మహాసభ శ్రీ మురహరి మస్తానరావు అధ్యక్షతన జరిగింది.

మహాసభలో ఏడుగురితో గ్రామ కమ్యూనిస్టుకమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీకి నూతన కార్యదర్శిగా శ్రీ ఉడతనేని శీతారామయ్య, తిరిగి సహాయ కార్యదర్శిగా రావి వీరవెంకయ్యగార్లు ఎన్నికోబడ్డారు.

విశ్వనాథపల్లి

విశ్వనాథపల్లి, సెప్టెంబరు 25

దివితాలూకా విశ్వనాథపల్లి గ్రామ కమ్యూనిస్టుపార్టీ సభ్యుల సమావేశం ఈ నెల 21 న 1 గంట నుండి శ్రీ మనగా బుచ్చిరోటయ్యగారితో జరిగింది. కార్యదర్శిగా కొత్తపల్లి వెంకటేశ్వరరావుగార్ని ఎన్నుకున్నారు.

బంజర్లను బేరం పెడుతున్న భూస్వామి

మనూరు, సెప్టెంబరు 22

ఖమ్మంజిల్లా బుర్గంపాహాడు తాలూకా మనూరు గ్రామంలోని శ్రీ బుర్రరాజు బుచ్చివెంకట భూపతిరావు అనే భూస్వామి గ్రామ ఆయకట్టులోని బంజర్లన్నీ ఆక్రమించుకొని పేదలను అందులో అడుగు పెట్టనివ్వడంలేదు. వీటిలో కొన్ని ఎకరాలు గ్రామాలనుండి వచ్చి చేరిన వారికి అమ్మటం, వారు దున్నిన తరువాత పట్టా చేయుమని కోరితే వారిని నానా ఇబ్బందులు పెట్టడం కూడా జరుగుతోంది.

ఈ భూస్వామి అక్రమాలను ప్రభుత్వం అరికట్టాలని గ్రామప్రజలు ఆందోళన చేస్తున్నారు.

తైవాన్‌నుండి వైదొలగాలని అమెరికా దుష్టపన్నాగం ప్రభుత్వం 14 వ హెచ్చరిక చేసింది.

హరిజనులకుకాదని ఇళ్ళస్థలం లక్షాధికారికి మంజూరు

నంద్యాల, సెప్టెంబరు 26

నంద్యాల పట్టణంలోని నూనెపల్లి హరిజనులు ఇళ్ళస్థలాలపై దరఖాస్తు చేసుకొన్న పోరంబోకు భూమిని గరడయ్య అనే ఒక లక్షాధికారికి ప్రభుత్వం పంకజ్యం చేసిందనియాధికారిగా తెలుస్తోంది. ఆ భూమి ప్రస్తుతం ఆయనే అనుభవిస్తున్నారు.

నూనెపల్లి హరిజనులు ఇళ్ళస్థలాలు లేక పరాయి వాళ్ళ స్థలాల్లో పాకలు వేసుకొని ఆ స్థలాలకు అద్దె చెల్లిస్తున్నారు. గత రెండున్నర సంవత్సరాలుగా ఈ పోరంబోకు భూమిని తమకు మంజూరుచేయాలనివారు ఆందోళన చేస్తున్నారు. గత మేలో మంత్రి శ్రీ సంజీవయ్యగారు నంద్యాలకు వచ్చినప్పుడు కూడా హరిజనుల పక్షాన ఆయనకు ఈ విషయం విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ కమిషనరు, ఇతర స్థానికాధికారులు ఈస్థలం హరిజనులకే ఇవ్వటం న్యాయమని నివేదిక చేసినట్లు తెలుస్తూవుంది. కాని ఈలోగా శ్రీ గరుడయ్య మున్సిపల్ కౌన్సిలును, అధికారులను కూడగట్టుకొని ఆ స్థలం తన పేరిట మంజూరు చేయించుకొన్నాడని తెలుస్తోంది.

చిలకలూరిపేట కమ్యూనిస్టు సభ

చిలకలూరిపేట, సెప్టెంబరు 25

ఈ నెల 21 వ తేదీన నన్నపనేని వేటలాలూకా చిలకలూరిపేట పట్టణ ప్రజల కమ్యూనిస్టుపార్టీ మహాసభ జరిగినది. సభకు శ్రీ దారా మస్తానుగారు అధ్యక్షత వహించారు. 80 మంది పార్టీ సభ్యులుగా చేరారు. సమావేశంలో గత 3 సంవత్సరాల కార్యకలాపాలపై కార్యదర్శి అంబటి ఆంజనేయులుగారు రిపోర్టు నివ్వగా, చర్చలో పాల్గొన్న అనేక మంది అనేక సలహాలు యిచ్చారు. తర్వాత నూతన పట్టణ కమిటీని 6 గురితో ఎన్నుకొన్నారు. సభ్యుల పేర్లు: అంబటి ఆంజనేయులు, మేపోతుల పిచ్చయ్య, దారా మస్తాను, గాజుపాటి రాధాకృష్ణమూర్తి, పాతుబురి పున్నయ్య, ఆజీస్‌లు. సాయంత్రం 7 గంటలకు 100 మందితో ఊరేగింపు జరిగినది. అనంతరం స్వతంత్ర మైదానంలో శ్రీ గంధి కోటేశ్వరరావుగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. 1000 మంది వైగా ప్రజలు వచ్చారు. సభలో జిల్లా కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి వేములపల్లి శ్రీకృష్ణగారు, ప్రస్తుత జాతీయ, అంతర్జాతీయ పరిస్థితులను, కేరళ పరిస్థితులను గూర్చి వివరంగా ఉపన్యసించారు. శ్రీ పెడవల్లి శ్రీరాములుగారునూడా మాట్లాడారు. అంబటి ఆంజనేయులుగారు పట్టణ మహాసభ తీర్మానాలను వివరించారు. అధ్యక్షుని వందనాలతో సభ ముగిసింది.

ఆలేరు పట్టణ పార్టీ సర్వసభ్య సమావేశం

ఆలేరు, సెప్టెంబరు 20

భువనగిరి తాలూకా ఆలేరుగ్రామములో ఆలేరుపట్టణ పార్టీ సర్వసభ్య సమావేశం పార్టీ ఆఫీసులో జి. రామచంద్రంగారి అధ్యక్షతన జరుపబడినది. జిల్లా సెక్రటేరియట్ సభ్యులు, కా॥ రామచంద్రారెడ్డిగారు అమృతసర్ మహాసభ నిర్ణయాలను, పార్టీ నిబంధనను, సభ్యుల బాధ్యతలను గూర్చి క్లుప్తంగా వివరించారు. మహాసభ నిర్ణయాలను సభ్యులు చర్చించి ఆమోదించారు.

శ్రీమతి ఆయిట్ల కమలాదేవిగారు ప్రత్యేకాహ్వానముపై సమావేశములో పాల్గొన్నారు. వారు కేరళ ప్రభుత్వం వారు చేయుచున్న ప్రజాహిత కార్యాలను క్లుప్తంగా వివరించారు.

శ్రీ బండు పరిషింపులుగారు ప్రధాన కార్యదర్శిగానూ, జి. యాదగిరిగారు సహాయ కార్యదర్శిగానూ ఎన్నుకొన్నారు.

నిడుదవోలు తాలూకా గ్రామాధ్యక్షుల సంఘ కార్యకర్త సమావేశం ఈనెల 14 వ తేదీన జరిగింది. 1959 సంవత్సరానికి యీ తాలూకాలో గ్రామాధ్యక్షులను మెంబర్లుగా జేర్పించి సంఘాన్ని పటిష్టం చేయాలని ఒక తీర్మానం, "గ్రామాధ్యక్షి" పత్రికకు చందాదార్లను ఎక్కువగా చేర్పించాలని, మరికొన్ని తీర్మానాలు ఆమోదించారు.

సీతారాం కార్మిక సమ్మె: ఖమ్మం హోటల్ కార్మిక సంఘ సానుభూతి

ఖమ్మం, సెప్టెంబరు 25

గూడూరు డివిజన్ సీతారాంపురం మైకా కార్మికుల వివాదాన్ని పరిష్కరించటానికి బదులు శాంతియుతముగా సమ్మెచేస్తున్న 74 మంది కార్మికులను స్త్రీలు, పురుషులు, పిల్లలు అనే విచక్షణ లేకుండా శాంతిభద్రతలు అనే ముసుగుతో అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి చాలా విరుద్ధము. చట్టవిరుద్ధముగా ప్రవర్తించిన మైకగని యజమానులపైన ప్రభుత్వము ఎటువంటి చర్య తీసుకోక పక్షపాతముతో యజమానుల చర్య బయపరచి కార్మికులను అరెస్టు చేయడం చాలా అన్యాయము కావున పనినుండి తొలగించిన కార్మికులను వెంటనే పనిలో చేర్పించి, అరెస్టు అయిన కార్మికకుటుంబాలను వెంటనే విడుదలచేస్తూ కేంద్ర ప్రభుత్వము పై కార్మికులకు న్యాయము కలిగించే ప్రయత్నము చేయగలరని ఆశిస్తున్నామని ఖమ్మం పట్టణ హోటల్ వర్కర్సు యూనియన్‌వారు తీర్మానించారు.

లేఖలు

హిందీ ఉపాధ్యాయులు

మహాశయా,

ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు హైయ్యర్ ఎలిమెంటరీస్కూలు లేక సీనియర్ బేసిక్ పాఠశాలల్లో పరిమితి కాలం (పార్టుటైమ్) హిందీ ఉపాధ్యాయులను నెల 1 కి రు 30/- వేతనముపై నియమించుకొన వచ్చునని ఉత్తర్వులు జేసినందున, అట్టి వారి కనీస యోగ్యత "ప్రచారక్"గా నిర్ణయించిరి. పట్టణాలలో "ప్రచారక్" పరీక్షలో నుత్తీర్ణులైనవారు లభించుట కేవలము దుర్లభము. అసాధ్యము; ప్రభుత్వమువారు వెంటనే తమ ఉత్తర్వులను ఉపసంహరించుకొని కనీస యోగ్యత "రాష్ట్రభాషా విశారద"గ నున్న చాలునని ప్రకటించి హైయ్యర్ ఎలిమెంటరీ లేక సీనియర్ బేసిక్ పాఠశాలలయందు హిందీ బోధనకు తగు ప్రోత్సాహము కలుగజేయాలని కోరుచున్నాను.

నూతక్కి రామారావు,
బోడపాడు, (గుంటూరుజిల్లా)

ఎరువుల దొంగవ్యాపారం

మహాశయా,

కంచికచర్ల బ్లాకులో రైతులకు యెరువులనిమిత్తం తక్కువ అప్పులకొరకు దరఖాస్తులు పెట్టుకొనిరి. ఆ దరఖాస్తులకు 22-8-58 వ తేదీన "బ్లడ్ యోగేట్ కో ఆపరేటివ్ స్టోర్సు" కంచికచర్ల డిపోకు వచ్చినవి యివ్వగా యింతవరకు స్టాక్ వచ్చలేదనే నెపముతో రైతులకు అమోనియం సల్ఫేట్ యివ్వనందున చాలా ఆందోళన పడుచున్నారు. కాని మరియొకశాలమునకు స్టాక్ వచ్చినా వివరములు డిపోవారు చెప్పుటకు నిరాకరించుచున్నారు.

డిపోవారు వచ్చిన స్టాకును దొడ్డిదారిన అమ్మవలసి యేయునకు దాటించుచున్నారనే వదంతులకూడావున్నవి. కాబట్టి పై అధికారులు తగినచర్య తీసుకొని రైతులకు వెంటనే ఎరువులు అందే విధి కలుగజేయుగలరని ఆశించుచున్నాను.

సజ్జా అమ్మేశ్వరరావు

ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షా పత్రములు

మహాశయా,

విద్యార్థుల విద్యాప్రమాణము తగ్గిపోవుచున్నదని గోలపెట్టుచూ, యూనివర్సిటీవారు ప్రశ్న పత్రము లిచ్చుసమయములో, సిలబసును చూడక ప్రధాన సూత్రములను గమనించక పోవుటచే, విద్యార్థుల ఎక్కువగా తప్పుటకు కారణమగుచున్నది. అందుకు సెప్టెంబరు 'రికార్డు మెట్రిక్ విద్యార్థుల లెక్కలుపేపరు సాక్ష్యము.

6 ఏండ్ల క్రితము ఆ ప్రశ్నలన్నను సైన్సు, అట్లుగా విడగొట్టినప్పుడు లెక్కల విభాగమునుండి శంఖులను తొలగించిరి. కాని ఈ పరీక్షలో రెండు లెక్కలను దానివైపే ఇచ్చిరి. ఇది నిజముగా సిలబసు మార్చిజేసిన పనియేగా?

కనుక ఆ రెండు లెక్కల మార్కులను మిగిలిన లెక్కలకు సర్దవలెను.

లెక్కలిచ్చునప్పుడు, ప్రధానమైన అధ్యాయమునుండి, సామాన్యముగా ఇచ్చు అధ్యాయములనుండి లెక్కలివ్వక మెన్సురేషన్ భాగమునుండియే 6 లెక్కలు యిచ్చియున్నారు. దీనివలన విద్యార్థులు ఎంతో అన్యాయమునకు గురికాకలదని వచ్చును. మెట్రిక్, ఎస్. ఎస్. ఎల్. సి. విద్యార్థులకు నూటిప్రశ్నలు ఇవ్వవలెననియమముయున్నది. కాని ఆ నియమము యిచ్చువారు అవిషయమును గమనించినట్లుగా లేదు. గ్రాఫ్ లెక్క ప్రత్యక్షముగా ఇవ్వకుండా పరోక్షముగా యిచ్చియున్నారు. ఇటువంటి అవకతవకలే పేపరునిండా గలవు. కనుక దీని వలన ఎంతోమంది విద్యార్థులు తప్పుట కవకాశముగలదు. ఏ ఒక్క విషయములో తప్పినను, మొత్తము తప్పినట్లుగా పరిగణింపబడుదురు గనుక, యూనివర్సిటీ వారి యీ అన్యాయమును సరిదిద్దుమని కోరుచూ, ఇటువంటి పొరపాట్లు ఇకముందు జరుగకుండా యుండుటకు తగిన చర్య తీసికొనవలెనని కోరుచున్నాను.

తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు గూడ ఈ విషయమును ఆలోచించి, యూనివర్సిటీకి తమ నిరసను తెలియజేయవలెను.

సి. వి. ఎస్. ధాస్
ఎం. ఏ. (వైశాలి)

"ఉపాధ్యాయులజీతాలు యిప్పించాలి"

అనంతపురం, సెప్టెంబరు 25

ఈనెల 23-9-58 న అనంతపురం జిల్లా ఉపాధ్యాయసంఘ కార్యదర్శి ఆర్. హనుమంతప్పగారి నాయకత్వాన రాయబారకమిటీవారు డైరెక్టరుగారిని కలుసుకొని ఈ క్రింది మెమొరాండం సమర్పించి విశదపరచారు. ఈ విషయమై రీజనల్ డిప్యూటీ డైరెక్టరుగారిని జిల్లా విద్యాశాఖాధికారిని విలేకరులు చర్చించారు. తదుపరి వీటిని పరిశీలించి తగిన సదుపాయములు కలిగించెదమని వాగ్దానమిచ్చారు.

అనంతపురంజిల్లాలోని ఎయిడెడ్ పాఠశాలలను ప్రభుత్వం స్వాధీనము చేసుకుంటున్నందుకు తమ హర్షాన్ని తెలుపుచూ, ఏ కారణముచేతనైనా సరే ఏ ఒక్కపాఠశాలను కూడా వదలకుండా తీసుకోవాలనీ, ఆంధ్ర రాష్ట్రం నాలుగు రెండుప్రాంతాల స్కేళ్ళను సరాసరిచేసి జీతములు జరపాలనీ, కేంద్ర ప్రభుత్వమువలనుకూడ జీతములు జరపాలనీ, అంతేకాగా 40, 50 స్కేళ్ళను జీతములు జరపాలనీ ఆశరూపాయల అదనపు అలవెన్సును పెంచుటకే ఎయిడెడ్ స్కూళ్లను పక్షపాతపడేస్తూ, హైదరాబాద్, సికిందరాబాద్ నగరాలలో యిచ్చే మరో 6 రూ. అదనపు అలవెన్సు అన్నిప్రాంతాలకు వర్తింపచేయాలనీ, ఉపాధ్యాయుని ఉద్యోగ విరమణ వయస్సు 55 నుండి 60 కు పెంచాలనీ, బ్లాక్ కౌన్సిల్‌లో ఉపాధ్యాయ ప్రతినిధులకు స్థానం కల్పించాలనీ, అనంతపురం జిల్లాలోని హైస్కూలు ఉపాధ్యాయులకు జూనియర్, ఆప్షన్ పేలల తేడా యింతవరకు ఇవ్వలేదు కాబట్టి వెంటనే ఇప్పించాలనీ, గత 3 సంవత్సరాలుగా ఈ ఉపాధ్యాయులకు ఇంక్రిమెంట్లు యివ్వలేదు కనుక వెంటనే యిప్పించాలనీ, వీటిలో వెంటనే కనీసం 6 రూ. గుంతకల్, హిందూపూర్ మున్సిపల్ హైస్కూలు ఉపాధ్యాయులకు యివ్వడంలేదు గనుక వెంటనే యిప్పించాలని కోరుచున్నారు.

దూపురాన్ కల్లుగీత సహకార సంఘం

హైద్రాబాద్, సెప్టెంబరు 20

మెదక జిల్లా గజ్వేల్ తాలూకా దూపురాన్ కల్లుగీత సహకారసంస్థ అధ్యక్షులు శ్రీ రామప్పామి, ఆయన అన్న దూపురాన్ కాంగ్రెసు నాయకులు శ్రీ సత్యనారాయణ మీరుభయులు కలిసి సంఘ సభ్యుల సౌకర్యార్థం కట్టిడబ్బు కాజేయడం మొదలగు దురాగతాలు చేస్తున్నారనీ, ప్రభుత్వం వెంటనే విచారణ జరిపి, ఈసంఘం అధ్యక్షపదవికి కొత్తగా ఎన్నికలు జరిపించాలనీ కోరుతూ శ్రీ ఆకుల రామచంద్రారెడ్డి కాసనసభ్యుడు శ్రీ ధర్మభిక్షం రెవిన్యూమంత్రికి నివేదించారు.



ప్రెసిడెంటు

ఫౌంటెన్ కలము

వ్యాపార ప్రకటన

విశాఖపట్నం, శ్రీకాకుళం, దక్షిణ జిల్లాస్థితులైన మా అభిమానులను, రీలర్లను, స్టాయిల్లను ప్రత్యేకించి గమనించగోరునదేమనగా, పై ప్రదేశములో మా వ్యాపార వ్యవహారములు యావత్తును మా ప్రతినిధియగు శ్రీ కె. ఆనందరావు (శ్రీ నగర్, కాకినాడ) గారి చేతనే మాడబడుచున్నవి. 1—4—58 తేదీ నుండి ఈ ప్రదేశములో ఏ ఇతర వ్యక్తి గాని మామునాని మా ప్రిన్సిపాల్సు ఎవరికి గాని ప్రాపరిధ్యము వహించుటకు అధికారము పొందియుండలేదు.

తాతా—ప్రధాన, గవర్నరుపేట,
విజయవాడ.

పెండరు నోటీసు

గుంటూరు తాలూకా యిప్పటం గ్రామ పంచాయతీ ప్రెసిడెంటు గారిచే 8-10-58 తేదీ సాయంత్రం 4 గంటలకు సీలువేసిన పెండర్లు తీసుకొనబడును. 5 గంటలకు తెరవబడును. అంగీకరించుటకు, నిరాకరించుటకు ప్రెసిడెంటుగారికి అధికారము గలదు. యితర వివరములు ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

నేలేసు గట్టుమంచి మూలవరకు రబ్బరురోడ్డు వేయుట. ఎస్టిమేటు ఎమౌంటు రు 950/- డిపాజిటు రు. 47-50 న. పైసలు.

ఆరుమళ్ళ చినవెంకటరెడ్డి,
ప్రెసిడెంటు యిప్పటం, 26-9-58.

నంబూద్రిపాద్‌పై హక్కుల తీర్మానం వాయిదా

ఆక్షేపణలను ఘాటుగా చేయనందుకు నిరసనగా లోక్‌సభనుంచి కమ్యూనిస్టు సభ్యుల వాకౌట్

న్యూఢిల్లీ, సెప్టెంబరు 27

కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్‌పై మినూ మసానీ ప్రవేశపెట్టిన హక్కుల తీర్మానాన్ని నేడు లోక్‌సభలో స్పీకరు అనంతశయనం అయ్యంగారు అనుమతించారు. అయితే సభ నేటితో కాలనిర్ణయం లేకుండా వాయిదాపడ్డంవల్ల యీ తీర్మానాన్ని కూడా వచ్చే సమావేశానికి వాయిదావేశారు.

నేడు ప్రశ్నా సమయం ముగిసిన వెంటనే మినూ మసానీ తమ హక్కుల తీర్మానాన్ని గురించి స్పీకరు ఏంనిర్ణయం చేశారని ప్రశ్నించారు. దానిపై రెండు గంటలసేపు అధ్యంతరాలు ప్రత్యేధ్యంతరాలతో తీవ్రవర్షం జరిగిన మీదట తీర్మానం పరిశీలనను వచ్చే సమావేశానికి వాయిదా వేశారు.

మసానీ తీర్మానం సక్రమంగా లేదని కమ్యూనిస్టుసభ్యుల ఆక్షేపణలూ తెలిపారు. వాని అన్ని ఆక్షేపణలను స్పీకర్ తోసిపేశారు. ఈ ఆక్షేపణలను అన్నో ఇండియన్ సభ్యుడు ఫ్రాంక్ అంథోనీ, కాంగ్రెసు సభ్యురాలు డాక్టర్ సుశీలానయ్యార్ వ్యతిరేకించారు.

కొనసాగ కమ్యూనిస్టు సభ్యులంతా ఉపసభాపతుడు శ్రీ ఎ. కె. గోపాలన్ నాయర్వెంట సభనుంచి నిష్క్రమించారు. రాజ్యాంగంలోని 355వ సూత్రం ప్రకారం కేంద్రం కేరళకు రక్షణ కల్పించవలదని శ్రీ గోపాలన్ అన్నారు. కేంద్రానికీ, రాష్ట్రాలకూ జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలను సభవారి ముందుకు తేవడంవల్ల రాష్ట్రాలకూ కేంద్రానికీ గల సంబంధాలు చెడిపోతాయన్నారు.

"ఇది ఇలాగే జరిగితే యూ. పి. ముఖ్యమంత్రి డాక్టర్ సంపూర్ణానందను మేం ప్రతిరోజూ సభవారి ముందుకు తీసుకువస్తూవుంటాం" అని సంజాలు కమ్యూనిస్టు సభ్యుడు రాధారీ ప్రకాశ్‌సింగ్ జాలతా హెచ్చరించారు.

మసానీ తీర్మానానికి అనుమతి ఇస్తున్నామని స్పీకరు ప్రకటించగానే అంతరరాలూ మసానీ ప్రభృతుల ముఖాలలోవున్న ఆందోళన తగ్గింది. స్పీకరు ఇలా ప్రకటించగానే కాంగ్రెసు, ప్రజాసోషలిస్టు పార్టీల సభ్యులు హర్షధ్వనాలు చేశారు.

ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిపై హక్కులతీర్మానాన్ని లోక్‌సభలో అమోదించిన ఉదంతం ఇదొక్కటే.

మసానీ తీర్మానంమీద చర్చ పాగివలోలీ సభలో ఉద్రిక్త వాతావరణం నెలకొల్పింది. తీర్మానాన్ని సభలో ప్రతిపాదించాలంటే పాతికమందికి పైగా సభ్యులు అనుమతించాలి. మసానీ తన ముసాయిదా తీర్మానాన్ని చదివి వినిపించి కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్‌కూ మంత్రికి పంపిన మొదటి తీర్మానంలో "అభాండం" అనే పదం ప్రయోగించి సభవారి హక్కులకు భంగం కలిగించారో లేదో హక్కుల సంఘంవారు నిర్ణయించవలసి వుందన్నారు.

కేరళ పరిస్థితినిగురించి చర్చజరపాలని అంతరరాయం సభలో తీర్మానం ప్రతిపాదించిన డాక్టర్ కె. బి. మీనన్ మసానీ తీర్మానానికి ఒక సవరణ ప్రతిపాదించారు. సభా ధిక్కరణ జరిగిందనీ అందుకని కేరళ ముఖ్యమంత్రిని సభాధర్మాసనం ముందుకు తీసుకొనివాలనీ ఆ సవరణలో వుంది.

అంటే ఈ తీర్మానాన్ని హక్కుల సంఘానికి పంపడానికి బదులు సభవారే దాన్ని తేల్చివేయాలని ఈ సవరణవల్ల కలిగినట్లవుతోందని స్పీకరు అన్నారు.

కొందరు సభ్యుల విషయంలో కేరళ ముఖ్యమంత్రి ప్రయోగించిన "అభాండం" అనేపదం చాలా తీవ్రస్వభావం గలదని మసానీ అన్నారు. సభ్యులలో దురుద్దేశాలు, కుట్రలు, కూటాలు వున్నట్లు ఈ పదం ఆరోపిస్తున్నదన్నారు. విధి నిర్వహణలో నిమగ్నులైన సభ్యులకు ఇలాంటి దురుద్దేశాలను ఆపాదించడం అంటే దాన్ని సభవారు ఆమోదించరాదన్నారు.

"కేరళ పరిస్థితిని గురించి సభవారు పూర్తిగా సమాలోచించాలని కేరళ ముఖ్యమంత్రి అంటున్నారు. కాని ఆ సభపట్ల ఆయన అనుసూత్రమూ గౌరవం చూపడంలేదు. సభవారి సమాలోచనకావాలంటూనే కేరళ ముఖ్యమంత్రి తమ పార్టీకి సమాజసిద్ధమైన అసహకారాన్ని ప్రదర్శిస్తున్నారు" అని మసానీ అన్నారు.

మసానీ అన్న మాటలకు కమ్యూనిస్టు సభ్యులు తీవ్ర నిరసన తెలియజేశారు. కమ్యూనిస్టుపార్టీకి దురుద్దేశాలాపాదించడం సముచితంకాదని చాలమంది సభ్యులన్నారు.

శ్రీ భార్గవా మందలింపు

పార్లమెంటు వ్యవహారాల్లో పండితుడైన వృద్ధ కాంగ్రెసువాది శ్రీ కాకూర్‌దాస్ భార్గవా లేచి మసానీ యీ విధంగా కమ్యూనిస్టు పార్టీ నంతనీ నిందించడం న్యాయంకాదని మందలించారు.

దానిపై మసానీ తిరిగిలేచి ఒకానొకపార్టీ అనహనం ప్రదర్శిస్తున్నదని పేర్కొనడం పార్లమెంటరీ సంప్రదాయానికి విరుద్ధం కాదనీ, కాగా వారిని శ్రీ కాకూర్‌దాస్ భార్గవా పేరు పేరుకొస్తున్నారు కాబట్టి కమ్యూనిస్టులనూ, వారి పార్టీనీ వారి మాటాలకి వారిని విడిచిపెడుతున్నానని అన్నారు.

ఈ హక్కుల తీర్మానాన్ని కమ్యూనిస్టు సభ్యులు శ్రీ ఎ. కె. గోపాలన్, ప్రొఫెసర్ హిరేన్ ముఖర్జీ, సాధన చంద్రగుప్త, సి. పి. నాయర్ పరిపరి సమర్థించారు. కాని లాభం లేకపోయింది.

ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ పంపిన రెండవ టెలిగ్రాం కూడా స్పీకరుకు చూపించడంలోనూ ఉద్దేశం చిందాదని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ కె. టి. కె. తంగమణి అన్నారు.

దీనికి పండితపంత్ తీవ్ర ఆక్షేపణ తెలిపారు. తాను తన పట్ల కి ద్రోహం చేసినట్లుదీనివల్ల అర్థమవుతుందన్నారు. ఆ టెలిగ్రాంను నేను స్పీకరుకు చూపించకుండా వుంటే కేరళ ముఖ్యమంత్రి నన్నేం అనేవారో ఆ పని చేయలేదనే ఆరోపణ వచ్చివుండేది. నేనా టెలిగ్రాంనే స్పీకరుకు చూపాను. లేకపోతే కేరళ ముఖ్యమంత్రి కోర్కె ఈడేరేదికాదు. ఆయన నా కప్పగించిన పనిని నిర్వహించాను అని పండిత పంత్ అన్నారు.

స్పీకర్ యీ తీర్మానానికి అనుమతించకుండా వుంటే ఎంతో సంతోషించి వుండేవాడ్ని. కాని స్పీకర్ వేరే విధంగా నిర్ణయించారు. కేరళ ముఖ్యమంత్రి చేసిన ప్రకటనపట్టి ఆయన పంపిన మొదటి టెలిగ్రాం రహస్యమైనది. దాన్ని చూపించవలసిందని స్పీకర్ కాని, హక్కులసంఘం కాని కోరకుండావుంటారనే ఆశిస్తున్నాను. అలాగాకపోతే కోరినట్లయితే నేనిస్తాను. కాని రహస్యమైన పత్రాలనుఅడగకూడదని విన్నవించుకుంటున్నాను అని శ్రీ పంత్ అన్నారు.

తీర్మానంమీద ఆఖరున మాట్లాడినవారు డాక్టర్ రాంమనోహర్ లోహియా. వృద్ధ కాంగ్రెసు యోధుల కోవకు చెందినవారాయన. ఈ సమస్యను ఇంతటితో ముగిస్తే బాగుండునని, తీర్మానంలోనం పట్టుబట్టడం కూడదనీ సభవారికి ఆయన విన్నవించారు. ఇప్పటికు జరిగిన చర్చలు హక్కుల విషయంలో సభవారి భావాలను వెల్లడి చేశాయి. కేరళ ముఖ్యమంత్రి తానుఅభాండ"మనేది ఉద్దేశపూర్వకంగావాడలేదని రెండవ టెలిగ్రాంలో స్పష్టపరిచారు. అంగీకరిస్తే ఈ పరిణామాలన్నీ మన మధ్య ఈ సమస్యనింతటితో కట్టిపెట్టకపోతే సభలో అవసరమైన వ్యాఖ్యానాలు చెలరేగి ప్రజాతంత్రానికే చిక్కులు తేగలవు అని ఆయన అన్నారు.

అప్పటికి మధ్యాహ్నం రెండున్నర అయింది. అనధికార వ్యవహారాలకు కేటాయించిన సమయం అంతటితో ముగిసింది. కనుక స్పీకరు ఈ తీర్మానాన్ని వచ్చే సమావేశానికి వాయిదావేస్తూ ప్రకటన చేశారు.

ఇంగ్లీష్ ఛానల్ యీదిన భారతీయుడు

డోవర్ (బ్రిటన్), సెప్టెంబరు 27

కలకత్తా యీతగాడు శ్రీ మిహిర్ సేన్ ఇంగ్లీష్ ఛానల్‌ను 14 గంటల 45 నిమిషాల్లో యీది, డోవర్ సముద్రతీరాన్ని నేడు చేరాడు.

కేరళకు ధాన్యం సప్లయి

లోక్‌సభలో జైన్ ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 27

కేరళకు ఆహారధాన్యాల సప్లయి విషయమై మంత్రి శ్రీ జైన్ లోక్‌సభలో ప్రకటిస్తూ ఇలా అన్నారు:

(ఈవార్తలో తొలిభాగం నిన్నటి ఇచ్చాము. —సం.)

"కంట్రోళ్ళ రోజుల్లో ఆహార ధాన్యాల అమ్మకానికి రాష్ట్ర ప్రభుత్వం తన నిధులనుండే ఏడాదికి 1 కోటి 50 లక్షల వరకు సబ్సిడీ యిస్తూ వచ్చింది. అందుచేత గత సంవత్సరం కూడా కేరళ ప్రభుత్వానికి ఒక కోటి రూపాయలవరకు సబ్సిడీ యివ్వాలని నిర్ణయించబడింది. కాని కేంద్రానికి సమాచారం అందినంతవరకు రాష్ట్ర ప్రభుత్వం ఏ కొద్ది లక్షలో ఇందుకు ఖర్చుపెట్టినట్టు తెలుస్తూంది. అందుచేత కేంద్రం యీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక సహాయం చేసే సమస్య ఏర్పడదు.

ఏది ఏమైనప్పటికీ కేరళ ఆహార సమస్యగురించి ఈ వేళనే రాష్ట్ర ఆహారమంత్రితో చర్చిస్తాను.

దక్షిణమండలంలో ఆ మండలానికి సరిపడేటంతగాను, ఇంకా ఎక్కువగాను కూడా ఆహారధాన్యాలున్నాయి. ఆంధ్ర నుండి కేంద్రం కొంత వరకు ఖరీదుచేస్తున్నదికూడ. ఉత్తరాదినిఆంధ్రనుండికొంగరవాణా జరగుతున్నట్లు ఫిర్యాదులుఅందాయి. ఈ విషయాన్ని ఆంధ్ర ప్రభుత్వ దృష్టికి తెచ్చాము. వారిప్పుడు కంట్రోళ్ళను మరింతకఠినంగా అమలు జరుపుతున్నారు. ఇందువలన దొంగ రవాణాకూడా తగ్గింది."

అనుబంధ ప్రశ్నలకు శ్రీ జైన్ సమాధానం యిస్తూ ఆంధ్రనుండి కేరళ వర్తకులు పెద్దయెత్తున బియ్యాన్ని కొంటూనే ఉన్నారనీ, ఇది కేరళ మార్కెట్‌లో స్వేచ్ఛగా విడుదల అవుతూ ఉన్నదనీ అన్నారు.

సెప్టెంబరు 1-22 తేదీల మధ్య దాదాపు 10 వేల టన్నుల బియ్యం ఆంధ్రనుండి కేరళకు వర్తకులు కొనుక్కొని వెళ్ళారన్నారు. కేరళకు కేంద్రం యివ్వదలచిన 24 వేలటన్నులబియ్యంలోనూఇప్పటికి అయిదారువేల టన్నులు సంపాయనీ మిగిలినది పంపుతున్నామనీ శ్రీ జైన్ తెలియజేశారు.

నాగార్జునసాగర్ సమ్మెయత్నం విరమణ

హైదరాబాద్, సెప్టెంబరు 27

నాగార్జునసాగర్ ప్రాజెక్టు కార్మిక సంఘ ప్రతినిధులకు, ప్రభుత్వ ప్రతినిధులకు మధ్య జరిగిన ఒప్పందం ఫలితంగా ప్రాజెక్టు కార్మికులు నేటి నుంచి ప్రారంభించ తలపెట్టిన సమ్మెను విరమించారు.

ప్రజా సోషలిస్టుపార్టీ డిప్యూటీ చైర్మన్ శ్రీ సురేంద్ర ద్వివేది బ్రిటిష్ ప్రభుత్వ ఆతిథిగా ఒక నెల యింగ్లండులో పర్యటిస్తారు.

హైదరాబాద్ విశేషాలు

రిక్షావాలాల హర్తాళ్

హైదరాబాద్, సెప్టెంబరు 27

సెప్టెంబరు 29 వ తేదీన జంటనగరాలలో రిక్షావాలాలంతా హర్తాళ్ జరపాలని హైదరాబాద్ రిక్షావాలాల సంఘం నేడు విజ్ఞప్తి చేసింది.

లైసెన్సులు ఒసగటంలో విధించిన పరిమితులను తొలగించాలనీ, మున్సిపల్ పట్టాలపేరుతో రిక్షావాలాలను వేధించుకుతినటం నిరమించాలనీ మున్నగు కోర్కెలను రిక్షావాలాలు కోరుతున్నారు. ఈ కోర్కెలను అంగీకరించటానికి అధికారులు నిరాకరిస్తున్నందుకు నిరసనగా ఈ హర్తాళ్ జరుపుతున్నారు.

కాంగ్రెసు కార్యకర్తకు జైలు శిక్ష

రికాబ్‌గంజ్ మండలి కాంగ్రెసు కార్యవర్గ సభ్యుడు శ్రీ మానయ్యకు క్రింది కోర్టుజడ్జీ విధించిన రెండు నెలల కారాశిక్షను, వంద రూపాయల జరిమానాను అడిషనల్ సెషన్స్‌జడ్జి నేడు ఖాయపర్చారు.

కొన్ని కేసులలో నిందితుడైన శ్రీ మానయ్యను పోలీసు అరెస్టు చేయగా, పోలీసుల కస్టడీనుంచి తప్పించుకు పారిపోవటానికి ప్రయత్నించిన నేరానికి ఈ శిక్షను విధించారు.

భూమిశిస్తు సంస్కరణల సంఘ కార్యక్రమం

హైదరాబాద్, సెప్టెంబరు 27

భూమిశిస్తు సంస్కరణలసంఘం వారు అక్టోబరు 10 వ తేదీన హైదరాబాద్‌నుంచి బయలుదేరి నల్లగొండ, విజయపురి (నాగార్జునసాగర్ డామ్ ప్రాంతం) మీదుగా, గుంటూరు ప్రాంతాలలో పర్యటించి, అక్టోబరు 19 వ తేదీన హైదరాబాదుకు తిరిగి వస్తారు.

ఇల్లుకూలి నలుగురు పాలకొల్లు వాస్తవ్యుల మరణం

హైదరాబాద్, సెప్టెంబరు 28

హైదరాబాద్‌లోని ఫోలీసాయిల్ ప్రాంతంలో ఒక ఇల్లు కూలి, నలుగురు చనిపోయారు. చనిపోయిన వారిలో 59 సంవత్సరాల వృద్ధస్త్రీ, 20 సంవత్సరాల యువతి, నాలుగు సంవత్సరాల, మూడు నెలల వయస్సుగల ఇద్దరు పసిపిల్లలు కలరు.

ఈ కుటుంబం పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లుకు చెందిన కొత్తూరి కాయల వ్యాపారికి సంబంధించినదని తెలుస్తోంది.

కుటుంబంలోని మరి ఇద్దరు ఈ ప్రమాదంనుంచి తప్పుకొని బయట పడగలిగారు.

చనిపోయిన నలుగురి అంత్యక్రియలకు అనేకమంది హాజరయ్యారు.

చెరుకుపంట పోటీ

హైదరాబాద్, సెప్టెంబరు 27

ఆంధ్రప్రదేశ్‌లోని పది జిల్లాలలో చెరుకుపంట పోటీలు జరపటానికి రాష్ట్ర ప్రభుత్వం రు 5895 లు మంజూరు చేసింది.

హైదరాబాద్ కమ్యూనిస్టు కమిటీ విస్తృత సమావేశం

హైదరాబాద్, సెప్టెంబరు 27

హైదరాబాద్ నగర కమ్యూనిస్టు కమిటీ విస్తృత సమావేశం ఈ నెల 25వ తేదీన శ్రీ ఎస్. సాంబమూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో నగరకమిటీ సభ్యులతో పాటు జిల్లా కమిటీల కార్యదర్శులు, సభ్యులుకూడా హాజరయ్యారు.

హైదరాబాద్ కమ్యూనిస్టు మహాసభను అక్టోబరు 17-20 తేదీలలో జరపాలని నిర్ణయించారు. మహాసభకు సన్నాహాలు చేసే నిమిత్తం కొన్ని ఉపసంఘాలను నియమించారు. ఈ మహాసభకు 2 వేల రూపాయల విరాళాలు వసూలు చేయాలని నిర్ణయించారు. అఖిలభారత కమ్యూనిస్టు వాయిదులలో ఒకరిని మహాసభకు ఆహ్వానించబోతున్నారు.

అఖిలపక్ష ఆహారసంఘాలను స్థాపించాలనీ, ప్రజా కమిటీల సహాయంతో ఆహార ధరల పెరుగుదలను అరికట్టాలని ప్రభుత్వాన్ని కోరటమూ తీర్మానించారు.

పేద ప్రజలకు ఆహార పదార్థాలను చౌక ధరలకు అందజేసేందుకు సబ్సిడీ యివ్వాలని కూడా అందులో పేర్కొన్నారు.

కేరళలో ప్రతిపక్షాల అనుసరిస్తున్న వైఖరిని విమర్శిస్తూ మరొక తీర్మానం చేశారు. పసిఫిక్ సముద్ర ప్రాంతం నుంచి అమెరికా నేవలను ఉపసంహరించాలనీ, చైనా అంతరంగిక వ్యవహారాల్లో అమెరికా జోక్యానికి స్వస్తి చెప్పాలనీ మరొక తీర్మానంలో ఉన్నాయి. (వి. వి.)

వివియన్ బోసు కమిటీ నివేదిక

[1 వ పేజీ తరువాయి]

పరిశీలించాడనీ అన్న విషయాలపై విచారణకమిటీ ఏమైనా స్పందించారా?

శ్రీ పంత్: నివేదికలోని వివరాలగురించి నేనిప్పుడు చర్చించ దలచుకోలేదు. వాస్తవానికి నేనింకా నివేదికను చదవలేదు.

శ్రీ హెచ్. సి. దాసప్ప: విచారణకమిటీ నివేదికను సభవారికిచ్చి నప్పుడు కమిటీ ముందు సాక్ష్యాల వివరాలను కూడా సభకు అందజేస్తారా?

శ్రీ పంత్: కమిటీ ముందు సాక్ష్యంయిచ్చినవారు ఏ పరిస్థితులలో యిచ్చారో నాకు తెలియదు. కమిటీ విచారణ అంతా రహస్యంగాజరిగింది. వత్తిడికి గురయిచ్చారో, లేకపోతే యిచ్చారో నాకు ఏమాత్రం తెలియదు. ఒకవేళ సాక్ష్యాలను విచారించాలనుకుంటే ఈ సభ ఉన్నత విచారణసంస్థహోదాతో ఆ సాక్ష్యాలను విచారించటానికి ఒప్పుకోదని నా ఉద్దేశ్యం.

శ్రీ హేమబారువా: శ్రీ విఠలరావుగారు: హోంశాఖామంత్రి నివేదికను చదవ లేదంటున్నారు. చదవని పక్షంలో పత్రికలలో వడినవార్తలు వాస్తవంకాదని ఎట్లా అంటున్నారు?

శ్రీ పంత్: విచారణ కమిటీలోని సభ్యులుగాని ప్రభుత్వ అధికారులుగాని విచారణ కమిటీ నివేదిక అంశాల గురించి ఎట్టి పత్రికా ప్రకటన చేయలేదు. ప్రభుత్వానికి అందినది రహస్య నివేదిక. అందుచేత పత్రికలలో ఏది పడినా అది అధికారయుతంగా ప్రకటించినదికాదు వాస్తవమైనదీ కాదు.

శ్రీ ఆర్. కె. ఖాడిల్కర్: పత్రికలలో పడిన వార్తలను ప్రభుత్వం ఖండించలేదు. అందుచేత అందులో ఏది వాస్తవమో ఏదికాదో నేను తెలుసుకోవచ్చునా?

శ్రీ పంత్: ప్రభుత్వం ఖండించేదాకా వేచిఉండడానికి బదులు గౌరవనీయ సభ్యుడు ప్రభుత్వం భావ పరిణతుంతరకు అటువంటి అనధికారవార్తలను విశ్వరించడం మంచిది.

శ్రీ ఎస్. మహంతి: రిజర్వ్ బ్యాంకు గవర్నర్ విషయం, ప్రభుత్వ బ్యాంకు అధ్యక్షుని విషయం చాగ్లా కమిషన్ నివేదికలో పేర్కొన్నారు కదా, వీటిని వివియన్ బోస్ కమిటీ విచారణకై ఎందు కివ్వలేదు?

శ్రీ పంత్: అనవసరమని ప్రభుత్వం భావించింది. విచారణ జరుపవలసిన ఉద్యోగుల జాబితా గురించి సభలో తీర్మానం చేసినప్పుడు, పార్లమెంటులో ఎవరూ ఇతరుల పేర్లను ఆ జాబితాలో చేర్చాలని కోరలేదు కదా!

శ్రీ మహావీర్ త్యాగి: ఈ విచారణ ఫలితంగా పెట్రోలియట్ ఉద్యోగులు తమ బాధ్యత ఏమీలేనట్టు ప్రవర్తిస్తున్నందుకు ప్రభుత్వం ఏమైనా చర్య తీసుకుంటుందా?

శ్రీ పంత్: పెట్రోలియట్ ఉద్యోగులు తమ బాధ్యతను చైతన్యయుతంగా నిర్వహిస్తున్నారని నేను భావిస్తున్నాను. నిర్భయంగాను, స్వతంత్రంగాను ఇకముందు నిర్వహిస్తారనీ, త్వరలోనే ప్రజాజీవితాలలో ప్రధానంగా దృష్టిలో పెట్టుకుంటారనీ ఆశిస్తున్నాను.

అమెరికా ఉపగ్రహం మరోసారి వైఫల్యం

వాషింగ్టన్, సెప్టెంబరు 25

నిన్న అమెరికావారు ప్రయోగించిన ఉపగ్రహం కక్ష్యలో చేరకముందే మండిపోయిందని అమెరికా రక్షణశాఖవారు నేడు ప్రకటించారు.

నెహ్రూన్, డల్లెస్‌ల ఆందోళన

(1 వ పేజీ తరువాయి)

గిస్తూ డల్లెస్ ఇలా అన్నారు:

ప్రపంచ శాంతికి అమెరికా సేవలు ప్రపంచాన్ని "అయోమయపూరితమైన" డిమాండ్‌కు తగ్గట్టి సేవలను ఉపసంహరిస్తే, అట్లాంటిక్ కూటమికి పెద్ద దెబ్బ తగులుతుంది.

పసిఫిక్ ప్రాంతంనుంచి అమెరికా సేవలను ఉపసంహరిస్తే దాని ప్రభావం పశ్చిమయూరప్ రాజ్యాలపైన కూడా విధిగాపడితీరుతుందని డల్లెస్ అన్నారు.

అమెరికా సేవలను పెడపట్టి బయటకు గెంటేస్తామంటూ హెచ్చరిస్తూ సోవియట్ ప్రధాని శ్రీ క్రుశ్చేవ్ అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్‌కు వ్రాసిన లేఖను డల్లెస్ పశ్చిమ యూరప్ దేశాల దృష్టికి తెచ్చారు.

తూర్పు ఆసియా ప్రాంతం తమవాడు కీలకస్థానాన్ని ఆక్రమించిన దంటూ డల్లెస్ ఇలా అన్నారు;

ఉత్తర అట్లాంటిక్ కూటమికి ప్రాణప్రదమనదగిన మూత్రాలకు తూర్పుఆసియాలో తమవాడు ప్రముఖ పాత్రవహించింది. ఈ ప్రముఖత్వాన్ని తట్టుకోలేకపోతే, అసలు అట్లాంటిక్ కూటమి నిలుస్తుందా అన్న అనుమానం తలెత్తక మానదని ఆయన అన్నారు.

అమెరికా 7 వ నౌకాదళం అమెరికా సముద్ర జలాలకు మాత్రమే పరిమితం కావాలని సోవియట్ వైఖరి కేసాల ప్రభుత్వాలు కోరుతున్నాయి. ఈ కోర్కెను అంగీకరించటమంటే ఇక ఉత్తర అట్లాంటిక్ కూటమి ఎలా నిలబడ గల్గుతుందని డల్లెస్ ప్రశ్నించారు.

ఉత్తర అట్లాంటిక్ కూటమిలో అప్పుడప్పుడు తీవ్రమైన అభిప్రాయ భేదాలు తలెత్తుతున్నవనీ, వాటివల్ల కూటమి ఉనికికే ప్రమాదం వాటిల్లివచ్చునని, అందుచేత అట్లాంటిక్ కూటమి విస్తృత అవసరాన్ని అంతాగుర్తించాలనీ డల్లెస్ అన్నారు.

అట్లాంటిక్ కూటమి రాజ్యాలలో అభిప్రాయ భేదాలు ఏర్పడినప్పుడల్లా సోషలిస్టు రాజ్యాలు విజయాలు సాధించగల్గుతున్నవని డల్లెస్ పేర్కొన్నారు.

పశ్చిమ రాజ్యాలలో కల ప్రధానమైన బలహీనత అనైక్యతేనని, ఈ బలహీనతను పోగొట్టుకోటానికి ఆకేశాలు అన్నివిధాల ప్రయత్నించాలనీ అమెరికా విదేశాంగమంత్రి సలహా చెప్పారు.

బహ్రీన్‌పై ఆధిపత్యం

తమదేనని ఇరాన్ షా

టెహరాన్, సెప్టెంబరు 27

అరబ్ సింధుశాఖలో బ్రిటిషు రక్షిత సంస్థానంగా ఉన్న బహ్రీన్‌పై సార్వభౌమాధిపత్యం ఇరాన్ కేనానికేనని పునరుద్ఘాటిస్తూ ఇరాన్ రాజు షా నేడొక ప్రకటన చేశారు.

బహ్రీన్ జనాభా లక్షా పాతిక వేలు. ఇదొక పెద్ద చమురు కేంద్రం. బహ్రీన్ పెట్రోలియమ్ కంపెనీకి బహ్రీన్ చమురు గనులపై పూర్తిఆధిపత్యం కలదు. ఈ కంపెనీ షేర్లలో హెచ్చుభాగం అమెరికా కేళ్ళకులవే.

ఉత్తరోత్తరా ప్రపంచ యుద్ధం ప్రజ్వరిల్లితే, ఇరాన్ ఏదో ఒకపక్షాన చేరకుండే కాని, తటస్థంగా వుండబోదనికూడా షా అన్నారు.

డిగోల్ రాజ్యాంగంపై ఓటింగు ప్రారంభం

పారిస్, సెప్టెంబరు 28

ఫ్రెంచి ప్రధాని డిగోల్ తయారుచేసిన కొత్త రాజ్యాంగంపై జనాభిప్రాయ సేకరణ నేడు ప్రారంభమైంది.

ఆల్జీరియాలో ఫ్రెంచి సైనికులు తుపాకులు ఎక్కుపెట్టి, ఆల్జీరియన్లచేత ఓటుచేయిస్తున్నారని "ఇస్వెస్తియా" విలేఖరి వ్రాసినట్లు మాస్కో వార్త.

ఫ్రాన్సులో చాలామంది ప్రజలు డిగోల్ రాజ్యాంగంపై ఏ రకమైన అభిప్రాయంవెలిబుచ్చటానికి సిద్ధంగా లేరనీ, అయితే ఫ్రెంచి పాలక ప్రజలచేత బలవంతంగా చేయించిన ఓట్లతో, డిగోల్ రాజ్యాంగం పెద్దగా అడ్డంకులేదనీ ఆవిలేఖరి వ్రాశాడు.

ఇది ఇలా వుండగా ఉత్తర ఫ్రాన్సులోని రూబెయిక్‌లో నిన్న ఆల్జీరియా విద్యార్థులు ఇద్దరు పోలీసులను హతమార్చి, పారిపోయారు.

బెంగాల్ ఆహార ఆందోళన సమాప్తి

కలకత్తా, సెప్టెంబరు 27

ఇప్పటికి పదమూడు రోజులుగా వామపక్షాలవారు ఆహార సమస్యపై రాష్ట్రవ్యాప్తంగా చేస్తున్న ఆందోళనను నేడు విరమించారు.

ధరలపెరుగుదల కడుపుమండినవారు వామపక్షాలవారు ఏర్పరచిన కమిటీవారు ముఖ్యమంత్రి శ్రీ బి. సి. రాయ్ యిచ్చిన హామీలను పురస్కరించుకొని నేటి ఉదయం ఈ నిర్ణయం చేశారు. అంతకుముందు కమిటీవారు శ్రీ బి. సి. రాయ్‌తో సంభాషణలు జరిపారు.

కేంద్రంనుండిఇతోధిక సహాయం, విస్తృతంగా రేషనింగ్, రైతాంగానికి అప్పులిచ్చే నిమిత్తం ఎక్కువ గ్రామాలు, కొన్ని వాడకంసరకులకు గరిష్టధరల నిర్ణయం మొదలైన విషయాలను వీరు చర్చించారు. బియ్యం తదితర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగినందున ఈచర్యలు అవసరమని కమిటీవారు అభిప్రాయపడ్డారు.

ప్రతిపక్షంచేసిన అనేకసూచనలను ముఖ్యమంత్రి అంగీకరించారు. అందుకు అనేక చర్యలు తీసుకున్నారు కూడా.

ఆహారసమస్యను పౌరాణికరాజకీయాలకు అతీతంగా ఉంచాలనీ, అందుకు ప్రతిపక్షం తగిన వాతావరణాన్ని ఏర్పరచాలనీ శ్రీ బి. సి. రాయ్ అన్నారు.

కలకత్తాలో ఈ ఆహార ఆందోళన సందర్భంలో అరెస్టుచేసిన 1600 మందిని ప్రభుత్వం విడుదల చేసింది. నిర్బంధంలో ఉన్నవారిపై కేసులను ఎత్తివేయడానికి ఉత్త్వులు జారీ చేశారు.

బెంగాల్ శాసనసభా ప్రతిపక్ష నాయకుడు శ్రీ జ్యోతిబాసు, రిపబ్లికన్ పార్టీ నాయకుడు శ్రీ జతిన్ చక్రవర్తి తదితరులు కమిటీ తీరుపున ఒక ప్రకటన చేస్తూ రెండు రోజులక్రితం ప్రభుత్వం ప్రకటించిన సహాయ చర్యలన్నీ తాము సాగించిన ఉద్యమ తక్షణ ఫలితాలేనని తెలియజేశారు. అంతేకాక భవిష్యత్తులో మేమిని కూడా ఉద్యమం సాధించిందన్నారు.

ప్రభుత్వం తన వాగ్దానాలకు కట్టుబడి, ప్రజా ఆహార సంఘాలకు గౌరవించాలి. ఆహారవిచారణ కమిటీ నివేదిక గుణపాఠాలను మరచిపోకుండా ఆహార ధాన్యాల సేకరణను ఖచ్చితంగా అమలు జరపాలి. అధిక లాభాలను, దొంగనిల్వలను అరికట్టాలి. ఆహారధాన్యాల ధరలను పెరగకుండా స్థిరీకరణచేయాలి అని అన్నారు.

భారతదేశంనుండి పత్తి ఎగుమతి

తగ్గిపోవడం లేదని మంత్రి వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 27

భారతదేశంనుండి పత్తి ఎగుమతులు తగ్గిపోతున్నవనేమాట వాస్తవం కాదని వాణిజ్య పరిశ్రమల శాఖా డిప్యూటీ మంత్రి శ్రీ సతీశ్ చంద్ర నేడు లోక్ సభలో తెలియజేశారు.

1958 లో పోలైన గ్రీందటి ఆరు సంవత్సరాలలోను సగటున 3 లక్షల బేళ్లు ఎగుమతి అవుతున్నాయని అన్నారు.

అమెరికాకు ప్రత్తిసరఫరాగురించి ఇక్కడ కాంగ్రెసు సభ్యులు లేవనేసిన చర్చకు వాటు చెబుతూ శ్రీ సతీశ్ చంద్ర పై సమాచారం తెలియజేశారు. భారతదేశ పత్తిఎగుమతులను క్రమానుగతంగా యాస్తున్నామని, 1957-58 లో 4 లక్షల బేళ్లుమాత్రమే దిగుమతి అయినాయనీ అన్నారు.

పత్తిఎగుమతిలో పాకిస్తాన్‌కంటే భారతదేశం పెనుగులాడుతోందన్న విమర్శకు జవాబుచెపుతూ, భారతదేశంలో పండే పత్తిలో మూడో 90 వంతులు ఇక్కడే వినియోగించుకుంటున్నామని పాకిస్తాన్ మాత్రం 50 వంతులకూడా వినియోగించుకోలేక పోతున్నదనీ అన్నారు.

భారతదేశం త్వరలో ఉన్నత శ్రేణికి చెందిన ఉన్ని తయారుచేయగలదని ప్రభుత్వవర్గాలద్వారా తెలుస్తున్నది.

తూర్పు ఆసియాలో బ్రిటను స్థానంలో ఆస్ట్రేలియా సైనికశక్తిగా తయారవుతున్నదని సింగపూర్ మాజీ ప్రధాని మార్షల్ హెచ్చరించారు.

భూటాన్‌లో త్రి నెహ్రూకుటీర్లు

భూటాన్, సెప్టెంబరు 27

భూటాన్ పర్యటన ముగించుకొని భారతదేశానికి తరలిన ప్రధాని నెహ్రూకు పరివారానికి భూటాన్ మహారాజు, ప్రజలు ఘనంగా వీడ్కోలు యిచ్చారు. భూటాన్‌నుండి భారతదేశానికి రావడానికి అయిదు రోజులు పడుతుంది.

బ్రసెల్సులో మొరార్జీదేశాయ్

బ్రసెల్స్, సెప్టెంబరు 27

భారత ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ శామన్వెల్తు ఆర్థిక మంత్రుల సమావేశానికి హాజరైతిరిగివస్తూ నేడు బ్రసెల్స్ చేరారు. బ్రసెల్స్‌లోని అంతర్జాతీయ పారిశ్రామిక ప్రదర్శనం చూసిన తరువాత ఆయన పారిస్ వెళతారు.

ఛార్టర్డ్ ఎక్కౌంటెంట్లచట్టం సవరణ బిల్లు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 27

ఛార్టర్డ్ ఎక్కౌంటెంట్ల చట్టం (1949) సవరణ బిల్లును వాణిజ్య పరిశ్రమ